# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 14, మే 2023 | 16 పేజీలు


## కర్ణాటక ఎన్నికలలో బీజేపీ ఓటు బ్యాంకు తగ్గలేదు



కర్ణాటక రాజకీయాలు తెలంగాణాలో చెల్లవు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

వివరాలు మెయిన్ పేజీలో...

## నేడు కొండగట్టులో పెద్ద హనుమాన్ జయంతి

- దీక్షల విరమణకు వేలాదిగా తరలివస్తున్న భక్తులు
- విద్యుత్ దీపాలంకరణలో అంజన్న క్షేత్రం
- సాంస్కృతిక కార్యక్రమాలతో హోరెత్తుతున్న అంజన్నాలయం

మల్యాల, ప్రభాత వార్త: కొలిచే భక్తుల కొంగు బంగారం కొండగట్టు అంజన్న ఆలయంలో నేడు పెద్ద హనుమాన్ జయంతి జరగనుంది.



2 లో..

## బైక్ దొంగలను పట్టుకున్న చొప్పదండి పోలీసులు



2లో...

- 20 బైకుల స్వాధీనం
- పోలీసులను అభినందించిన సిపి, ఎసిపి
- వివరాలను వెల్లడించిన రూరల్ ఎసిపి టి. కరుణాకర్ రావు


























# నేడు కొండగట్టులో పెద్ద హనుమాన్ జయంతి

మొదటి పేజి తురువాయి..

శుక్రవారం నుండే జయంతోత్సవాలు మొదలైనప్పటికి ఆదివారం ఆలయంలో పవనసుతుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడంతో పాటు ఇదే రోజు వేలాదిగా శ్రీ స్వామివారి దీక్షలు స్వీకరించిన భక్తులు తమ మాల విరమణ చేసుకోవడానికి కొండగట్టుకు తరలివస్తున్నారు. జయంతోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా, ఎస్పి భాస్కర్, చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ ప్రత్యేక చొరవతో ఆలయంకు వచ్చే భక్తులకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా భారీ ఏర్పాట్లను చేపట్టారు. మండుతున్న ఎండలు మూలంగా దీక్షలు స్వీకరించిన భక్తులు మాల విరమణకు ఈరోజు రాత్రి వరకు లక్షకు పైగానే చేరుకునే అవకాశం ఉందని అంచనా, ఈ మేరకు కరీంనగర్ – జగిత్యాల ప్రధాన మార్గంలో దీక్ష స్వాముల పాదయాత్రలు వాహనాలతో రద్దీ మొదలైంది. ఆదివారం రోజు జరిగే జయంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి దీక్షలు చేపట్టిన భక్తులు ఇప్పటికే ఎండలను లెక్క చేయకుండా కాళ్ళకు గుడ్డలు చుట్టుకుని వందలాది కిలోమీటర్ల నుండి పాదయాత్రల ద్వారా కొండపైకి చేరుకుంటున్నారు. ఇందుకు గాను వివిధ జిల్లా శాఖ అధికారుల పర్యవేక్షణలో ఎంపిడివోలు, తహశీల్దార్, ఇంజనీరింగ్ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. అంతేకాకుండా భారీ సంఖ్యలో పోలీస్ సిబ్బంది బందోబస్తు కూడా నిర్వహిస్తున్నారు.

**యాగశాలలో ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు..:** కాగా యాగశాలలో స్థాపిత దేవతారాధన హోమం సుందరకాండ పారాయణం, పంచామృత అభిషేకాలు, సహస్రనామార్చాన, మహా నివేదన, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం శ్రీ అమ్మవారికి కుంకుమార్చన, సహస్రనామార్చన స్థాపిత దేవతారాధన హోమం, బలిహరణం, మహా నివేదన కార్యక్రమాలను అర్చకులు, వేద పండితులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ మారుతి స్వామి, ఆలయ ఈవో వెంకటేష్, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

**పొద్దంతా మామూలే.... రాత్రంతా రద్దీ..:** జయంతోత్సవాలకు ఉదయం 10 లోపు భక్తులు శ్రీ స్వామివారి దర్శనాలు దీక్ష విరమణలు చేసుకుంటుండగా, ఎండల వల్ల తిరిగి సాయంత్రం నుండి భక్తుల రద్దీ పొటెత్తుతుంది. శనివారం రాత్రి కొండంత భక్తులతో నిండిపోయే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. కాగా రామ నామ స్మరణతో కొండగట్టు ఆలయం పులకరించిపోతుంది.

**సాంస్కృతిక కార్యక్రమాలతో హోరెత్తుత్తున్న కొండగట్టు..:** ప్రభుత్వం ఈసారి కొండగట్టు జయంతి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడంతో జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పలువురు కళాకారులు డప్పు కళాకారులు తమ నృత్యాలు విన్యాసాలతో అలరిస్తున్నారు. రాత్రి కళాకారుల నృత్యాలు కోలాటాల కార్యక్రమంలో ఎమ్మెల్యే రవి శంకర్ కూడా పాల్గొంటారు.





# బైక్ దొంగలను పట్టుకున్న చొప్పదండి పోలీసులు

మొదటి పేజి తురువాయి..



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పోలీసులు బైకు దొంగలను పట్టుకున్నారు. అది చాకచాక్యంగా వ్యవహరించి 25 ద్విచ్ఛక్ర వాహనాలను దొంగిలించిన ముఠాను చొప్పదండి పోలీసులు చేదించి 20 బైకులను స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు కరీంనగర్ రూరల్ ఎసిపి టి. కరుణాకర్‌రావు పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ మేరకు కరీంనగర్‌లోని కొతిరాంపూర్‌కు చెందిన ఆనందం శ్రీకాంత్ చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన కుక్కల శివకుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు. ఏప్రిల్ 19న ఆర్నకొండ గ్రామానికి చెందిన చిలుముల దీలిప్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆర్నకొండకు చెందిన కుక్కల శివకుమార్ కరీంనగర్ వెంకట్ బజాజ్ షోరూంలో పనిచేస్తున్న ఆనందం, శ్రీకంత్ ఇద్దరు తన మోటర్ సైకిల్ అమ్మినారని మూడు నెలలలోపు బండి రిజిస్ట్రేషన్ చేస్తానని చెప్పి రిజిస్ట్రేషన్ చేయాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 17న కుక్కల శివకుమార్‌ను బండి రిజిస్ట్రేషన్ చేయించమని అడుగగా తిట్టి చంపుతామని బెదిరించారని తెలిపారు. వారిద్దరు కలిసి ఆర్నకొండకు చెందిన ఆవుల శ్రీకాంత్, ఆవుల రాజులకు కూడా మోటర్ సైకిల్లు అమ్మి రిజిస్ట్రేషన్ చేయించకుండా మోసం చేశారని ఫిర్యాదులోతెలిపారు. ఈ ఫిర్యాదును ఆసరాగా చేసుకుని చొప్పదండి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందుతుల కోసం వెతుకగా వారి తప్పించుకుని తిరుగగా వారి సెల్‌ఫోన్ ఆదారంగా పోలీసులు చాకచాక్యంగా వ్యవహరించి శనివారం ఉదయం కుక్కల శివకుమార్‌ను, ఆనందం,శ్రీకాంత్‌లను చొప్పదండి బస్టాండ్ సమీపంలో పట్టుకున్నారు. ఆనందం శ్రీకాంత్ కరీంనగర్‌లోని సీతారాంపూర్‌లో గల వెంకట్ బాజాజ్ షోరూంలో ఫ్రీ డెలివరి ఇంచార్జీగా పనిచేస్తున్నాడు. కస్టమర్లకు వాహనం చెక్ చేసి డెలివరి ఇస్తాడు. గోదాంలో గల మోటర్ సైకిళ్లను గోదాం నుండి షోరూం కు తీసుకుని వస్తుంటాడు. కాని అతని జల్సాలకు డబ్బులు సరిపోక సులభంగా డబ్బులు సంపాదించాలని ఆర్నకొండకు చెందిన కుక్కల శివకుమార్ షోరూంకు వెళ్లినప్పుడు పరిచయం చేసుకున్నాడు. ఆనందం, శ్రీకాంత్ చాలా రోజుల నుండి షోరూంలో పనిచేయడంతో యాజమాన్యం అతనిని పూర్తిగా నమ్మినారు. ఈ నేపథ్యంలో కుక్కల శివకుమార్ సహయంతో షోరూం నుండి దొంగతనంగా ఎవరికి అనుమానం రాకుండా మోటారు సైకిళ్లను తీసుకుని వచ్చి అవి డ్యామెజి ఉన్నాయని రిజిస్ట్రేషన్ తర్వాత చేస్తామని నమ్మించి తక్కువదరకు అమ్ముకునేవారు 40 వేల నుండి 50 వేల వరకు ఒక్కో వాహనాన్ని అమ్ముకునేవారు. రిజిస్ట్రేషన్ చేసే సమయంలో ఇబ్బందులు రావడంతో చొప్పదండి లో ఫిర్యాదు చేయగా చొప్పదండి సిఐ ఎస్సై ఉన్నతాధికారుల అదేశాల మేరకు చాకచాక్యంగా వ్యవహరించి ఇద్దరిని ఆదుపులోకి తీసుకుని వాహనాలను స్వాదీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా రైటర్ వేణు, కానిస్టెబుల్ సమ్మయ్యలను అభినందించారు. కరీంనగర్ సిపి సుబ్బారాయుడు ఎసిపి కరుణాకర్‌రావులు సిఐ గోపతి రవీందర్‌ను, ఎస్సై ఉపేంద్రచారిని, ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుతం 20 ద్విచ్ఛక్ర వాహనాలను స్వాదీనం చేసుకున్నామని, మరో 5 ద్విచ్ఛక్ర వాహనాలను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

### హిందూ ఏక్తాయాత్రకు తరలిరండి,
# విజయవంతం చేయండి

**- బిజెపి కార్పోరేటర్ రాపర్తి విజయ**



**కరీంనగర్ ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 14 ఆదివారం పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా కరీంనగర్‌లో తలపెట్టిన హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్క హిందువు తరలి రావాలని బిజెపి కార్పొరేటర్ రాపర్తి విజయ పిలుపునిచ్చారు. హిందూ ఏక్తా యాత్రకు మహిళలు తరలిరావాలని కోరుతూ కార్పొరేటర్ రాపర్తి విజయ కరీంనగర్ పట్టణంలోని పలు ప్రాపంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాపర్తి విజయ మాట్లాడుతూ.. హిందువుల ఐక్యతను సంఘటితశక్తిని దెబ్బతీయడానికి అనేక శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని, ఇతర మతాల మెప్పుల కెఓసం కొన్ని రాజకీయ పార్టీలు హిందువులను చులకన చేసే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. అందుకే హిందువుల ఐక్యత, సంఘటతశక్తి చాటి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రతి ఏటా హనుమాన్ జయంతి సందర్భంగా హిందూ సమాజాన్ని జాగృతం చేయడానికి కరీంనగర్‌లో హిందూ ఏక్తాయాత్ర చేపడుతున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈనెల 14 ఆదివారం రోజున కరీంనగర్‌లోని వైశ్య భవన్ నుండి సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమయ్యే హిందూ ఏక్తాయాత్రకు స్వచ్ఛందంగా హిందూ ప్రజలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క హిందువు గర్వంగా ఏక్తాయాత్రలో పాలుపంచుకొని హిందూ సమాజ ఐక్యత, శక్తిని చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఇన్చార్జి తరుణ్ చుగ్ పాల్గొంటారని తెలిపారు. హిందూ ఏక్తాయాత్రలో పిల్లలు, పెద్దలు, యువతి, యువకులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.

## పల్లెనిద్రతో ప్రజల సమస్యల సత్వర పరిష్కారం

**- ప్రజల చెంతకే అధికారులు,ప్రజాప్రతినిధులు - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పల్లెనిద్ర ద్వారా ప్రజలకు చేరువై సమస్యలు సత్వర పరిష్కారం అవుతాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండల హనుమాజీపేట్ గ్రామంలో శనివారం రాత్రి మీరు నేను కార్యక్రమంలో భాగంగా వార్డులలో తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ స్థానిక మహిళలు,యువకులు,రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల తీరును పరిశీలిస్తూ,ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరించారు.జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు పెద్దఎత్తున హాజరై తిలకం దిద్ది ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు.అనంతరం గ్రామంలో పల్లెనిద్ర చేస్తారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పల్లె అభివృద్ధి చెందుతుందని,దేశంలో ఎక్కడా లేనివిధంగా 44 లక్షల మంది రైతులకు రైతు భీమా వర్తింపు,రాష్ట్రంలో 12 లక్షల మందికి కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ చెక్కుల పంపిణీ,20 లక్షల మంది విద్యార్థులకు సన్నబియ్యం,నియోజకవర్గంలో 22 వేల ఎకరాలలో గతంలో పండితే ఇప్పుడు 62 వేల ఎకరాలలో పంట విస్తీర్ణం జరిగిందని అన్నారు.గ్రామంలో 233 మందికి ఆసరా పెన్షన్ల కోసం ప్రభుత్వం ప్రతినెల రూ.4.81 లక్షల ఖర్చు చేస్తుందని,103 మంది బిడి కార్మికులకు ప్రతినెల బిడి పెన్షన్ ద్వారా రూ.2 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఒక్కో ఆడబిడ్డలు రూ.1.60 లక్షలు అందాయని అన్నారు.16 మందికి శస్త్ర చికిత్సలు కాగా సిఎం సహాయనిధి ద్వారా గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.5 లక్షలు లబ్దిదారులకు అందజేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే తెలంగాణలో రిపీట్ అవుతాయి

**- రాబోయే రోజుల్లో సిఎం కెసిఆర్‌పై జనం తిరగబడుతారు**

**- టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈర్ల కొమురయ్య**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారమని, అక్కడి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే తెలంగాణలో రిపీట్ అవుతాయని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈర్ల కొమురయ్య అన్నారు. పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈర్ల కొమురయ్య శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కన్నడలో కాంగ్రెస్ గెలుపు దేశ రాజకీయాల్లో పెను మార్పులను తీసుకు వస్తుందని తెలిపారు. బిజెపి చేస్తున్న తమ రాజకీయాలను ప్రజలు



తిరస్కరించారని పేర్కొన్నారు. ఫిరాయింపులు, పార్టీలను చీల్చడం బిజెపికి అలవాటని ఆరోపించారు. తెలంగాణలో కూడా తీవ్రమైన అవినీతి పెచ్చు పెరిగిందని, 40శాతం అవినీతి కర్ణాటకలో జరిగిందని, ఇక్కడ అంతకంటే భయంకరమైన అవినీతి ఉందని, ఇక్కడ రాచరికపు పోడకలు, నియంత పోడకలు పెరిగిపోయాయని అన్నారు. టిఆర్ఎస్, బిజెపికి లాభం చేయడానికి కర్ణాటక ఎన్నికలలో రాజకీయ కుయుక్తులు పన్నిందని, ఎన్నికల అనంతరం బిజెపికి జెడిఎస్ మద్దతు ఇచ్చేలా చేశారని, కర్ణాటకలో బిఆర్ఎస్ ఎందుకు పోటీ చేయలేదని, జెడిఎస్‌కు మద్దతు ఇచ్చి జెడిఎస్‌ను బిజెపికి మద్దతు ఇచ్చేలా ప్లాన్ చేశారని అన్నారు. ఎంఐఎం పార్టీ మొదట 15 నియోజక వర్గాలలో పోటీకి సిద్ధమయ్యి తరువాత 2 నియోజక వర్గాలకు మాత్రమే పరిమితం చేశారని, ఇది జెడిఎస్‌కు లాభం చేయడానికే తప్పా మరో రాజకీయం కాదని అన్నారు. బిజెపి అవినీతిపైన 40శాతం కమీషన్ పనులపైన ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని, బిజెపి అవినీతి, నియంత రాజకీయాల పట్ల అక్కడ జనం తిరగబడ్డారని, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా కెసిఆర్ పాలనపై జనం తిరగబడుతారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు తెలంగాణలో పట్టం కడుతారని అన్నారు.

# కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు రాహుల్ జోడో యాత్ర, ఖర్గే చరిస్మా ముఖ్య పాత్ర

**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ - గెలుపు పట్ల గోదావరిఖని చౌరస్తాలో ఘనంగా సంబురాలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.


కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు రాహుల్ గాంధీ జోడో యాత్ర, ఖర్గే చరిస్మా ముఖ్య పాత్ర పోషించిందని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ అన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించడం పట్ల ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శనివారం ఘనంగా సంబురాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జనక్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో దేశంలో త్వరలో జరిగే నాలుగు రాష్ట్ర ఎన్నికలు ముఖ్యంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలువబోతుందని ధీమా వ్యక్తం చేశారు. అంతేగాకుండా జిల్లా మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇన్‌ఛార్జిగా ఉన్న అన్ని



నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ముమ్ముందు కూడా దేశంలో ఇక బిజెపి పార్టీకి చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయని, ఈ గెలుపు ఒక్క కాంగ్రెస్ పార్టీది కాదని, కర్ణాటక ప్రజలందరిదని గుర్తు చేస్తూ ఒకానొక దశలో ఎప్పటిలాగే బిజెపి అగ్ర నాయకత్వం మత బాణాన్ని వదిలిన, స్వయంగా అమిత్ షా, నడ్డాలు బెదిరించిన, మోడీ మొసలి కన్నీరు కారుస్తూ రోడ్ షోలు చేసిన కూడా కర్ణాటక ప్రజలున అదరక, బెదరక, విజ్ఞతతో, ఓర్పుతో తమ ఓటు ద్వారా బిజెపి పార్టీకి సరైన సమయంలో సరైన విధంగా బుద్ధి చెప్పారని, తెలంగాణలో కూడా బిజెపికి అంటకాగుతున్న కెసిఆర్ అవినీతి పాలనను కూడా ఇక్కడి ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ధర్మపురి, లక్ష్మిపతి గౌడ్, సదానందం, అక్బర్ అలీ, మనోహర్, శ్రీనివాస్, పోచయ్య, మహేష్ బాబు, సత్యనారాయణ, మార్కండేయ, అల్లావుద్దీన్, సాగర్, కుమారస్వామి, మల్లయ్య తదితరులున్నారు.

## వకీలుపల్లి గని ఉద్యోగులను అభినందించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ2 ఏరియాలోని వకీలుపల్లి గని ఉద్యోగులను ఏరియా జిఎం ఎ.మనోహర్ అభినందించారు. వకీలుపల్లి గనిలో కంటిన్యూస్ మైనర్ ప్రారంభమైనప్పటి నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్ణీత లక్ష్యాలను మంచి ఉత్పత్తిని సాధిస్తూ ఆర్జీ 2 ఏరియా లక్ష్యాలలో తమవంతుగా కృషి చేస్తుందని అభినందనలు తెలియజేశారు. ఇంతటి ప్రగతి సాధించడానికి కారణమైన గని మెనేజగర్ రవి కిరణ్‌కు జిఎం ఎ.మనోహర్ శనివారం ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అలాగే స్ట్రాటా బంకర్ నిర్మాణం అనుకున్న సమయంలో పూర్తి చేసి వినియోగంలోకి తేవడం మామూలు విషయం కాదని అన్నారు. ఈ విజయంలో భాగస్వాములైన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. భూగర్భ గనిలో వంద శాతానికి పైగా ఉత్పత్తి సాధించడం అభినందించదగ్గ విషయమని, ఇదే స్ఫూర్తితో రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని వారు అన్నారు. కార్యక్రమంలో గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, కాలనీ మెనేజర్ పి.రవికిరణ్, గ్రూప్ ఇంజనీర్ బి.చంద్రశేఖర్, అసిస్టెంట్ మెనేజర్ వి.తిరుపతి, ఫిట్ ఇంజనీర్ కె.జలపతి, సర్వే ఆఫీసర్ ఎండి.రెహమత్ అలీ, సంక్షేమాధికారి ఓంకారి బాబు తదితరులున్నారు.

## వకీలుపల్లి గనిని సందర్శించిన డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గనిని బెంగళూర్ రీజియన్ మైనింగ్ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ ఐ.సత్యనారాయణ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆయనకు పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. గనిలో నడుస్తున్న కంటిన్యూస్ మైనర్ 6ఎల్‌హెచ్‌పి సెక్షన్ పని స్థలాల వివరాలను ఈ సందర్భంగా డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మెనేజర్ పి.రవికిరణ్, గ్రూప్ ఇంజనీర్ బి.చంద్రశేఖర్, అసిస్టెంట్ మెనేజర్ వి.తిరుపతి, ఫిట్ ఇంజనీర్ కె.జలపతి, సర్వే ఆఫీసర్ ఎండి.రెహమత్ అలీ, సంక్షేమాధికారి ఓంకారి బాబు, సీనియర్ అండర్ మెనేజర్ సిహెచ్.మధూకర్ రెడ్డి, టి.అజయ్‌కుమార్ తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు



## క్రీడా పోటీల్లో తమ పేర్లను నమోదు చేసుకోండి

**- మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్**



చొప్పదండి ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కప్పు 2023 క్రీడా పోటీలలో పాల్గొనే పట్టణానికి చెందిన యువతి యువకులు ఈ నెల 14 వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్ తెలిపారు. ఈ పోటీలు ఈనెల 15 నుండి 17 వరకు నిర్వహిస్తారని మండల స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలిబాల్, ఆటల పోటీలను నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరగుతుందని అన్నారు. ఈ నెల 14న మద్యాహ్నం 3 గంటలలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని మరిన్ని వివరాలకు హరికిషన్ ఇప్పనపల్లి బాలుర ఉన్నతపాఠశాలలో సంప్రదించాలని కోరారు. ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ సెల్ నెం. 8328476506 ఆద్వర్యంలో నిర్వహించబడుతాయని తెలిపారు. 14న ఎంపికైనా పట్టణ జట్లను ఈ నెల 15 న మండల స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణంలోని యువతి యువకులు వినియోగించుకోవాలని కోరారు.

## పది అణిముత్యాన్ని అభినందించిన మాజీ ఎంపి వివేక్

చొప్పదండి ప్రబాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థి తోట కీర్తన పదవ తరగతి వార్షిక ఫలితాలలో పది జిపిఏ కైవసం చేసుకోవడంతో మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభక్క గాలన్న అభినందించారు. ఈ మేరకు శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. విద్యారంగంలో రాణించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొలిమికుంట ఎంపిటిసి తోట కోటేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యాక్షులు దొంతిసారపు సంపత్, ఒబిసి అద్యక్షులు పెద్ది వీరేశం, బూత్ అద్యక్షులు కంకణాల సాయి వరుణ్ రెడ్డి, రామకృష్ణ విఠల్, మహేందర్ రెడ్డి, ఎస్‌సి మోర్చా మండల అద్యక్షులు లింగంపల్లి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఐటమ్ నెం. 03

## మోడల్ ప్రిన్సిపాల్‌ను అభినందించిన ఎమ్మెల్యే సుంకె

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కోల రమేష్‌ను చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు విద్యశాఖ ప్రకటించిన ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలు పదవ తరగతి వార్షిక ఫలితాలలో అత్యున్నత మార్కులు సాధించి విద్యార్థులు విజయ కేరాటాన్ని ప్రిన్సిపాల్‌ను, ఆదర్శ ఉపాధ్యాయ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వెస్తున్నందుకు అభినందిస్తూ విద్యార్థులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో కొలిమికుంట సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్, చాకుంట సర్పంచ్ పెద్ది శంకర్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుపట్ల సంబురాలు



**కోరుట్ల, ప్రభాతవార్త**

కర్ణాటన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సూచనల మేరకు కోరుట్ల కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు కాలి ్చ, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక ప్రజా కురుక్షేత్రంలో కాంగ్రెస్ అఖండ విజయం కన్నడిగుల ఆశీర్వాదంతో పాటూ కాంగ్రెస్ పార్టీ అధి నాయకత్వం రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా కలిసివచ్చిందన్నారు. సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే, తెలంగాణరాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎందరో ప్రముఖ దిగ్గజ నేతలు, కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిందన్నారు. బీజేపీ దృష్టి అంతా కర్ణాటక మీదే పెట్టిన కానీ మత రాజకీయాల్ని విద్వేష రాజకీయాలు కన్నడిగులు బొంద పెట్టడమే ఈ ఫలితాలు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరు మాండ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు నయీం, యూత్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు రిజ్వాన్‌పాషా, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, రాజేష్, నాయకులు సత్య నారాయణ, నవీద్, తదితరులు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ మార్పు మొదలైందని రాబోయే ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుందన్నారు. ఈకార్య క్రమంలో మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీం, వెలిచాల సత్యనారాయణ, ఎంపీటీసీ పులి శిరీషహరి ప్రసాద్, సర్పంచ్ కున సులోచన శ్రీనివాస్‌రావు, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, ఉపాధ్యక్షుడు వెగ్యారపు శ్రీహరి, నాయకులు శంకర్, తిరుపతి, సంతోష్, అర్జున్‌గౌడ్, తిరుపతి నాయక్, లింగారావు, తుక్కన్న తిరుపతిరెడ్డి, శేఖర్, శంకర్, మొయినొద్దీన్, లక్ష్మారెడ్డి, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



**విజయం సాధించిన రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు**

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అనుక్షణం కష్టపడి విజయం సాధించిన రాహుల్‌గాంధీ, ప్రియాకం గాంధీ కష్టం ఊరికే పోలేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండి చేసిన అవినీతి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు సక్సెస్ అయ్యారన్నారు. కర్ణాటక రాష్ట్రంలో విజయం సాధించిన విధంగానే రాబోయే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో సైతం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని ధీమావ్యక్తం చేశారు.

# రామగుండం ఎమ్మెల్యేగా కోరుకంటి చందర్ రాజీనామా చేయాలి

**- తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ డిమాండ్**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



దళితులను అడుగడుగునా అవమాన పరుస్తూ అణిచివేస్తున్న రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తన పదవీకి వెంటనే రాజీనామా చేయాలని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ డిమాండ్ చేశారు. శని వారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల స్థానిక జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో జరిగిన రామగుండం నవ నిర్మాణ సభ సందర్భంగా దళితుడైన కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్‌కు జరిగిన అవమానం ను దళిత జాతి జీర్ణంచుకోలేకపోతుందని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సొమారపు సత్యనారాయణ, ప్రస్తుత ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రామగుండం కార్పొరేషన్‌లో మితిమీరిన జోక్యం చేసుకుంటూ మేయర్లను తమ చెప్పు చేతుల్లో పెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. వాళ్లను బానిసలుగా తయారు చేస్తున్నారని అన్నారు. సొమారపు సత్య నారాయణ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మేయర్ కొంకటి లక్ష్మినారాయణను, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న కోరుకంటి చందర్ హయాంలో మేయర్ బంగి అనిల్ కుమార్ దళితులు కాబట్టే కార్పొరేషన్‌ల విషయంలో ఇంత జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు. గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి జిహెచ ఎంసి అభివద్ధిలో జరిగే కార్యక్రమాలలో ఎక్కడా కూడా ఎమ్మెల్యేల, ఎంపీల జోక్యాన్ని అను మతించరని, ఆ విధంగా ఇక్కడ ఉండాలని అన్నారు. అదేవిధంగా ఆర్‌ఎఫ్‌సిఎల్ మరో బాధితుడు చెరుకుతోట శ్రీనివాస్ ఆత్మహత్యకు యత్నించడం బాధాకరమని, ఆర్‌ఎఫ్‌సిఎల్‌బాధితులకు వెంటనే న్యాయం చేయాలని, వారికి న్యాయం జరిగే వరకు టిఎల్‌పి అండగా ఉంటుందని ఆయన అన్నారు. సమావేశంలో నాయకులు అల్లెపు తిరుపతి, గాజుల రమేష్, పొన్నం రహిత, జి.అఖిల్ వర్మ, కాదాసి సాయి తేజ, నూనె కనకలక్ష్మి, మాటేటి సుగుణ తదితరులున్నారు.

# మృతునికి నివాళులు అర్పించిన కంసాల శ్రీనివాస్

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని దేశాయిపేట గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షులు క్యాదసి చిరంజీవి మృతి చెందడంతో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్పోరేటర్, ఆదార్ స్వచ్ఛంద సంస్థ అద్యక్షులు కాంసాల శ్రీనివాస్ బౌతిక గాయాన్ని సందర్శించి నివాళులుఅర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఅంబేద్కర్ సంఘం నాయకులు గజ్జెల లక్ష్మణ్, గజ్జెల సాయిలు, కల్లెపెల్లి లక్ష్మణ్, గంగస్వామి, బాబు, అంజయ్య, శంకరయ్య, అనుమండ్ల, నర్సింగం, బిఆర్ఎస్ నాయకులు సంపతి,అశోక్, మారుముల్ల సాంబయ్య, తదితరులు పాల్గోన్నారు.

# చిరంజీవి మృతి బాధాకరం

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి మండల పరిధిలోని దేశాయిపేట గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు క్యాదసి చిరంజీవి మృతి బాదకరమని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. అయన శుక్రవారం హఠాత్తుగా మరణించడంతో శనివారం ఉదయం బౌతిక గాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. అంబేద్కర్ సంఘానికి అందించిన సేవలు గ్రామంలో నిలిచి ఉంటాయని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యమ్రకంలో సర్పంచ్ గుంట రవి, నాయకులు సుద్దాల శ్రీనివాస్, పలువురు అంబేద్కర్ సంఘం నాయకులు గ్రామస్తులు పాల్గోన్నారు.






# ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 15లోగా పేర్లను నమోదు చేసుకోవాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్స్ కప్ 2023 ఆటల పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న క్రీడాకారులు బృందాలుగా ఈ నెల 15వ తేదీన ఉదయం 10గంటల లోపను రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ బి.సుమన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 నుంచి 17 వరకు మండల స్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాంశాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. వయస్సు 15 నుంచి 36 సంవత్సరాల మధ్య ఉన్న స్త్రీ, పురుషులు బృందాలుగా ఈ పోటీలలో పాల్గొనడానికి అర్హులని ఆయన తెలిపారు. ఫుట్ బాల్ పోటీలో పురుషుల బృందం మాత్రమే పాల్గొనవచ్చుని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో స్వయంగా లేదా, ఫోన్ నెంబర్ 9603666444, 7013900093లలో సంప్రదించి తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు.

# ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితున్ని పరామర్శించిన కందుల సంధ్యారాణి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



రామగుండం ఎరువుల కర్మా గారంలో ఉద్యోగం కోసం లక్షలాది రూపా యలు ఇచ్చి ఏ ఆధారం లేక ఆత్మహత్యకు యత్నించి చికిత్స పొందుతున్న బాధితున్ని పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి పరామర్శించారు. శుక్రవారం ముర్మూర్ గ్రామానికి చెందిన చెరుకుతోట శ్రీనివాస్‌ను గోదావరి ఖనిలోని మమత ఆసుపత్రిలో ఆమె శనివారం పరామర్శించారు. అనంతరం బాధితుని భార్య పద్మతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి పత్రికా విలేకరులకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్‌ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల కోసం డబ్బులు దళారుల చేతుల్లో పెట్టి డబ్బులు తిరిగి వస్తలేవనే కారణంతో తీవ్ర మనస్థాపానికి గురై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తరుణంలో ముర్మూర్ గ్రామానికి చెందిన చెరుకు తోట శ్రీనివాస్ అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యా ప్రయత్నం చేసుకోవడం బాధాకరమని, శ్రీనివాస్‌కు నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఏది ఏమైనప్పటికీ ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితుల దగ్గర తీసుకున్న దళారులు ఎతంటి వారైనా చట్టపరంగా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని పోలీసు శాఖను ఆమె కోరారు. అదేవిధంగా ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులు ఎవరూ కూడా మీరు ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని, కుటుంబాలకు దూరం కాకుండా ఉండాలని ప్రతీ ఒక్కరిని పేరుపేరునా కందుల సంధ్యారాణి కోరారు.

# కర్ణాటక విజయంతో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**



కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఫలితాలలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ నాయకులు శనివారం రాత్రి గంభీరావుపేట మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎండీ హమీద్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం ఎదుట పటాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు కర్ణాకట విజయం కాంగ్రెస్‌కు శుభసూచికమన్నారు. రానున్నది రాష్ట్రంలో కాంగ్రెస్ రాజ్యమే అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నుస్రత్, కాంగ్రెస్ నాయకులు ఎడబోయిన ప్రభాకర్, పాపగారి రాజుగౌడ్, జంగం రాజు, తహర్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి అభివృద్ధి కృషి

- రాష్ట్రంలోని అన్ని బస్టాండ్లో ఆధునీకరణ - ప్రజల సౌకర్యానికి వాటర్ ప్లాంట్‌లు
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ కొత్తబస్టాండ్‌లో తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ జగిత్యాల డిపో ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్.ఓ. వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగులు కోరగానే వారి సౌకర్యార్థం బస్‌డిపోలో వాటర్ కూలర్ అందజేయడం జరిగిందని,రూ.75 లక్షలతో ఫ్లోరింగ్, బాత్‌రూంలు బస్టాండ్లు ఆధునీకరణ చేయడం జరిగిందన్నారు. కరోనా వల్ల కొంత ఆర్టీసి దెబ్బతిన్నది అని ఇప్పుడు కొంత ఆదాయం మెరుగ్గా ఉందని అన్నారు.బస్టాండ్ ఆవరణలో పచ్చదనంపై దృషి పెట్టాలని సూచన చేశారు.సజ్జనర్ గతంలో బస్టాండ్‌ను సందర్శించి వాటర్ ప్లాంట్ అవసరాన్ని గుర్తించి ఏర్పాటుకు కృషి చేయడం అభినందనీయం అని ప్రజలకు చాలా ఉపయోగం అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో ఆర్టీసి అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని,ఎలక్ట్రిక్ బస్‌లు,కార్గో సేవలు,ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు.ప్రజలు ఆర్టీసి సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,డిపో మేనేజర్ నర్సప్ప,నాయకులు ఆరే తిరుపతి,ఆర్టీసి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో కాంగ్రెస్ సంబరాలు

### బాణాసంచ పేల్చి,స్వీట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రంలో వెలుబడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరేసిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరిపారు.కరీంనగర్ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు కాల్చి,మిఠాయి పంపిణీ చేశారు.స్వయంగా జీవన్‌రెడ్డి టపాసులు కాల్చారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ మతం పేరిట రాజకీయం చేసిన బిజెపిని కర్ణాటక ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు.కర్ణాటకలోని బిజెపి ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోవడమే కాకుండా మతం పేరుతో గుణపాఠం చెప్పారని చెప్పారు.తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ మిషన్ భగీరథ పేరిట అవినీతికి పాల్పడిందని రాబోయే రోజుల్లో కర్ణాటకలో బిజెపికి పట్టిన గతే కెసిఆర్‌కు పడుతుందని అన్నారు.అవినీతిలో కూరుకుపోయినా బిఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు తగిన రీతిలో బుద్ధిచెబుతారని కాంగ్రెస్ తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం కాయమన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి,పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య,కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, మన్సూర్, బండ భాస్కర్‌రెడ్డి,గుంటి జగదీశ్వర్,ధర రమేష్‌బాబు,గాజుల రాజేంధర్, బింగి రవి,చిట్ల అంజన్న,గుండా మధు, నేహాల్, విజయ్, రాజేష్, చిట్ల లత, పూర్ణచందర్‌రెడ్డి, చందా రాధాకిషన్,గంగాధర్,బెత్తెపు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యమా...?

- జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి
- పంచాయతీ కార్యదర్శులు అధైర్యపడొద్దు, ఆత్మహత్యలు చేసుకోవద్దు
- చనిపోయిన కార్యదర్శి కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్
- జెపిఎస్‌ల సమ్మెకు పంచాయతీ రాజ్ ఛాంబర్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి శోభారాణి సంఘీభావం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను జిల్లా స్థాయి క్యాడర్ పోస్టర్‌లని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొని మళ్లీ క్యాడర్ నిర్ణయించలేదని రాష్ట్ర ప్రభుత్వం సాకు చెప్పడం విడ్డూరంగా ఉందని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని జగిత్యాల జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షురాలు పెగడపల్లి మండలం,బతికెపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి డిమాండ్ చేశారు.రాజ్యాంగ నిబంధనల అనుగుణంగా నియామకం పొందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను మూడేళ్లలో రెగ్యులరైజ్ చేయాల్సి ఉన్నా నాలుగేళ్ల గడిచిన అలా చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘించి బెదిరింపులకు గురిచేస్తుందని శోభారాణి ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన హక్కుల సాధనలో తోడుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.జగిత్యాల జిల్లా కలెక్టరేట్ వద్ద పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు తాటిపర్తి శోభారాణి,కాంగ్రెస్ పార్టీ ధర్మపురి నియోజకవర్గం నాయకులు గజ్జెల స్వామిలు శనివారం సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అధైర్యపడి ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరారు.వరంగల్ జిల్లాకు చెందిన పంచాయతీ కార్యదర్శి సోని ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోనే ఆత్మహత్య చేసుకుందని,దీనికి ప్రభుత్వం భాధ్యత వహించి కోటి రూపాయల నష్టపరిహారంతో పాటు ఆమె కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం గ్రామస్థాయిలో పనిచేసే ఉద్యోగులపై కక్ష సాధింపు ఏమిటని ఆమె ప్రశ్నించారు.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన కోరికలు తీర్చి,తప్పును సరిదిద్దుకోవాలని హితవు పలికారు.సమస్య పరిష్కారం అయ్యేవరకు పంచాయతీ కార్యదర్శులకు అండగా ఉంటామని శోభారాణి భరోసా ఇచ్చారు.పంచాయతీ కార్యదర్శి సోని మృతి పట్ల రెండు నిముషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి గంగ్ర వెంకట్ రావు,ముదిరాజ్ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అయితవేని కొమురయ్య,గొల్లపల్లి సంతోష్,జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, చందన, రాజు, శిరీష, స్వప్న, వంశీ, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తడిచెత్తతో కంపోస్టు ఎరువు తయారీపై ఆన్‌లైన్‌లో అవగాహన

### పాల్గొన్న లక్ష్మీపూర్ గ్రామ మహిళ సంఘాల సభ్యులు



**జగిత్యాల,ప్రభాతవార్త :** మహిళలు తమ ఇంట్లో వాడేసిన తడిచెత్తతో కంపోస్టు ఎరువును సులభంగా ఇంట్లోనే తయారు చేసుకొని పెరటి తోటల్లో కూరగాయల పెంపకం,పండ్ల చెట్ల పెంపకానికి ఎంతో ఉపయోగమని,పైగా మంచి సేంద్రియ ఆహారం లభించే అవకాశం ఉన్నదని కర్ణాటకకు చెందిన డా.శాంతి అన్నారు.శనివారం ఆమె గూగుల్‌మీట్ ఆన్‌లైన్ ద్వారా జగిత్యాల జిల్లా,ఆసిఫాబాద్ జిల్లాల మహిళ సంఘాల సభ్యులకు ఇంట్లోనే ఎలా కంపోస్టు ఎరువు తయారు చేసుకోవచ్చో ప్రాక్టికల్‌గా చేసి చూపించడం జరిగింది.జగిత్యాల జిల్లా నుండి జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామ మహిళ సంఘాల వారు ఈ ఆన్‌లైన్ అవగాహన కార్యక్రమానికి హాజరు అవ్వడం జరిగింది.ఇంట్లో ప్రతి రోజు ఉపయోగించే అంటే తరిగిన కూరగాయల్లో మిగిలిన ముక్కలను,ఇతర తడిచెత్త తదితర చెత్తను ఇంట్లో ఏదేని డబ్బాలో గాని,కుండలో గాని,ఒకవైపులో గాని చిన్న చుట్టూ,కింద రంధ్రాలు చేసి ఆ డబ్బాలో ముందుగా ఎండిన ఆకులు వేసి,దానిపై తడిచెత్తను పెరించాలి,మరుసటి రోజు కూడా అలాగే వేస్తూ డబ్బా నిండిన తర్వాత డబ్బాకు మూత బిగించి నలభై రోజుల తర్వాత చక్కటి సేంద్రియ ఎరువు తయారు అవుతుందని దీనితో ఆరోగ్యమైన కూరగాయలు పండించుకోవచ్చని అన్నారు.దీని వలన గ్రామ పంచాయతీ వారికి కూడా కాస్త శ్రమ తగ్గుతుందని,మహిళలు తప్పనిసరిగా ప్రతి ఇంట్లో స్వంతంగా సేంద్రియ ఎరువు తయారు చేయాలని అన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్,ఎపియం,వివోఏలు,గ్రామ సంఘం సభ్యులు డా.శాంతితో మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెరుకు జాన్,ఉప సర్పంచ్ పన్నాల రఘు,ఎంపిటిసి నల్వాల సునీత,ఎపియం వోదెల గంగాధర్,వివోఏలు లక్కం రాజ్యలక్ష్మి,దొంతుల భాగ్యలక్ష్మి,ఫీల్డ్ అసిస్టెంట్ నల్వాల నరేష్,గ్రామ సంఘం లీడర్లు నల్వాల అమృత,దొనకొండ జమున,నక్క శంకరమ్మ కోడిమ్యాల విజయ,మారు సత్తవ్వ,మహిళ సంఘం లీడర్లు,సభ్యులు పాల్గొన్నారు.

## కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయభేరి

- బైక్ ర్యాలీ తీసిన గొల్లపల్లి కాంగ్రెస్ మండల నాయకులు
- హాజరైన జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్స్ పంచుకొని ఒకరికి ఒకరు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు.అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సంబరాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో గెలుపొందడం కోసం బిజెపి ప్రభుత్వంలోని ఒక్కో మంత్రి ఒక్కో జిల్లా చొప్పున క్యాంప్ ఏర్పాటు చేసుకొని ప్రచారం చేసినప్పటికీ,విచ్చలవిడిగా అవినీతికి పాల్పడి డబ్బులు పంచినప్పటికీ కాంగ్రెస్ పార్టీ తప్ప మరే ఇతర పార్టీలు తమ కష్టాలను దూరం చేయలేదని ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీని గెలిపించడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో కూడా రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అన్యాయాలు,అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా కష్టపడాలని ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం గొల్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు,స్థానిక సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ కర్ణాటకలో బిజెపి కుట్రలను ప్రజలు తిప్పికొట్టి,భజరంగ్‌బలిని అడ్డుపెట్టుకొని రాజకీయం చేయాలని చూసిన మోడీని ఓడించి,జెడిఎస్‌ను తిరస్కరించారని అన్నారు.కర్ణాటకాలో ఎలాగైతే స్పష్టమైన మెజారిటీతో కాంగ్రెస్‌పార్టీ గెలిచిందో తెలంగాణలో సైతం అదే రిపీట్ అవుతుందని,ఇప్పటి నుండి మార్పు మొదలైందని,దేశ వ్యాప్తంగా ఇలాంటి ఫలితాలు రావడం కాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీమ సంతోష్, సురేంధర్, సర్పంచ్‌లు చిర్ర గంగాధర్,రేవెళ్ల సత్యనారాయణ, సరసాని తిరుపతిరెడ్డి,పురంశెట్టి వెంకటేష్,ఎంపిటిసి సభ్యులు లక్ష్మణ్,ఉప సర్పంచ్‌లు హరి కిరణ్,కొండ వెంకటేష్‌గౌడ్,కాంగ్రెస్ నాయకులు పస్తం నారాయణ,నల్ల రామ్‌రెడ్డి,క్యాస గంగాధర్, తిరుపతి, చెవులమద్ది గంగాధర్, గడ్డం తిరుపతిరెడ్డి,చిర్ర దిలీప్,జేరిపోతుల కొమురయ్య, టౌన్ అధ్యక్షులు నేరెళ్ల మహేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు విజయ్, తిరుపతి, లద్దు సురేంధర్, రాజేష్,మహేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# మెటుపల్లి వార్త

## ముత్యాల మనీషకు ఘన సన్మానం

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మల్లాపూర్ మండల కేంద్రంలోని ముత్యాల మనీషకు ఇంటర్మీడియట్ ఫలితాల్లో బైపిసి గ్రూపులో అత్యధిక మార్కులు రావడంతో మనీష పదవ తరగతి బ్యాచ్ తరుపున శనివారం ఆమెను ఘనంగా సన్మానించారు. మల్లాపూర్ మండలానికి పేరు తెచ్చిన మనీషకు స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలుపగా కలెక్టర్ కావడయే తన ధ్యేయమని మనీష తెలిపింది. కాగా ఆమె తల్లిదండ్రులను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రుద్ర రాంప్రసాద్, పుప్పాల మహేష్, సీతారాం, పెద్దిరెడ్డి, లక్ష్మినర్సయ్య, బట్టి మల్లవెంకటస్వామి, రాచకొండ శ్రీనివాస్, సోమ ఆశ్విని కుమార్, వెంకట్‌రెడ్డి, రాజరెడ్డి, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై అనిల్‌కుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేసి విధులకు తీసుకోవాలి

**- ఇబ్రహీంపట్నం యాదవ మండలాధ్యక్షుడు రెబ్బటి రాజేంధర్ యాదవ్**

**- నేడు ఇబ్రహీంపట్నం మండలం సంపూర్ణ బంద్**

**ఇబ్రహీంపట్నం-ప్రభాతవార్త:** ఎస్సై అనిల్‌కుమార్‌పై ప్రభుత్వం విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేసి వెంటనే విధులకు తీసుకోవాలని ఇట్టి ఘటనకు నిరసనగా నేడు ఇబ్రహీంపట్నం మండలం సంపూర్ణ బంద్‌కు యాదవ సంఘాలు పిలుపునిచ్చినట్లు ఇబ్రహీంపట్నం యాదవ మండలాధ్యక్షుడు రెబ్బటి రాజేంధర్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు రాజేంధర్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన చిన్న గొడవలో ఇద్దరు మహిళల మధ్య జరిగిన వాగ్వాదంను పెద్దగా సృష్టించి తప్పు చేయని అనిల్‌కుమార్ యాదవ్‌కు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సస్పెండ్ చేయడం ఒక వర్గానికి కొమ్ము కాయడమేనని తెలిపారు. ఇట్టి సంఘటన చాలా భాదకరమని యాదవులు ముక్తకంఠంతో ఖండిస్తూ 24గం,ల్లో అనిల్‌కుమార్ యాదవ్‌పై చేసిన ఆరోపణలు ఎత్తివేయాలని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని హెచ్చరించారు. నేడు ఇబ్రహీంపట్నం మండలం బంద్‌కు మండల గొల్ల కురుమ యాదవ సంఘ సభ్యులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లెమీది మహేంధర్ యాదవ్, పల్లెమీది బస మల్లేష్‌యాదవ్, గొల్ల కురుమ సంఘాల నాయకులు, యాదవ యువకులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుపై కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు ఆదేశాల మేరకు పట్టణంలోని జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణులు శనివారం బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా మాట్లాడుతూ తెలంగాణ ముద్దు బిడ్డ మంథని ఎమ్మెల్యే, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇంచార్జిగా ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ భారీ విజయం సాధించడం సంతోషదాయకమన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ ఆదికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఫిషర్‌మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, సీనియర్ నాయకులు కల్లెడ గంగాధర్, కోరె రాజ్‌కుమార్, అన్వర్, అభి, భరత్, రగ్నేష్, అనిల్, శ్రీనివాస్, శ్రీకాంత్, పూజిత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ 32వ వార్డుకి చెందిన గర్వందుల రాములుగౌడ్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్లు కూతురు పద్మ, కూతురు రాజేష్,ముస్కు ఎల్లారెడ్డి, అనిల్‌గౌడ్, అంజన్నగౌడ్, కూతురు శేఖర్, రాజేశ్వర్‌రావు, మల్లేషంగౌడ్, తిరుపతిగౌడ్, అడ్వకేట్ నర్సయ్య, గంగాధర్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



## ఇథనాల్ పరిశ్రమ నిలుపుదల కోసం ముందు వరుసలో ఉండి పోరాడుతాం

**జగిత్యాల డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**వెల్గటూర్,ప్రభాతవార్త :** జిల్లా కాంగ్రెస్ పక్షాన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇథనాల్ పరిశ్రమ నిలుపుదల అయ్యేదాక ప్రజలకు మద్దతుగా ఉండి ముందు వరుసలో పోరాడతామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పాసిగామ,స్తంభంపల్లి గ్రామాల్లో శుక్రవారం ఇథనాల్ పరిశ్రమపై బిఆర్ఎస్ పార్టీకి చెందిన కెడిసిసి చైర్మన్ కొండూరి రవీంధర్‌రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌లతో అవగాహన సదస్సు నిర్వహించడం దురదృష్టకరమన్నారు.పొన్నం ప్రభాకర్‌ను ఇక్కడి రప్పించడంలో దాని వెనకాల ఉన్న అంతర్యమేమిటో మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ధర్మారం మండలంలో పాదయాత్రలో భాగంగా వచ్చినప్పుడు పసిగామ స్తంభంపల్లి గ్రామాల ఇథనాల్ బాధితులు పరిశ్రమ నిలుపుదల చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారని,పరిశ్రమ నిలుపుదలకు పూర్తిగా మద్దతు ఇస్తున్నామని,అవసరమైతే అసెంబ్లీలో దీనిపై ప్రస్తావిస్తానని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రాంత ప్రజలకు మద్దతు ప్రకటించి పోరాడితే,అధికారంలో ఉన్న మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజల వ్యతిరేక ప్యాక్టరీకి మద్దతు ఇస్తుంటే,దానికి ప్రతిపక్ష పార్టీ పక్షాన ఉండవల్సింది పోయి పొన్నం ప్రభాకర్ ఆ సదస్సులో మాట్లాడడం తమ విజ్ఞతకే వొదిలేస్తున్నామని అన్నారు.మంత్రి కొప్పుల ఈశ్వర్ పరిశ్రమతో ప్రజలకు ప్రాణహానీ కలుగకుండా జిల్లా కలెక్టర్,సంబంధిత అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించవలసింది పోయి పట్టించుకోకపోవడం సరైందికాదన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మేరుగు మురళిగౌడ్,సందీప్‌రెడ్డి,శ్రీకాంత్‌రావు,బందెల ఉదయ్,గోళ్ల తిరుపతి,రేగుంట నర్సయ్య,కొమురయ్య,శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి సోని మృతిపట్ల కొవ్వొత్తులతో నివాళులర్పించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలో గత 16 రోజులుగా సమ్మె చేస్తున్న జిల్లా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శనివారం జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీగా చేరుకొని కార్యాలయం ముందు సోని మృతి పట్ల కొవ్వొత్తులతో నివాళులర్పించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు. అనంతరం పంచాయతీ కార్యదర్శి సోని మృతి పట్ల రెండు నిముషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లాకు చెందిన పంచాయతీ కార్యదర్శి సోని ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోనే ఆత్మహత్య చేసుకుందని,దీనికి ప్రభుత్వం బాధ్యత వహించి నష్టపరిహారంతో పాటు ఆమె కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా కార్యదర్శులను నియమిస్తామనే ఆలోచన విరమించుకోవాలని జెపిఎస్‌లను క్రమబద్ధికరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ చందన, రాజు, శిరీష, స్వప్న, వంశీ, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ



**జమ్మికుంట, ప్రభాతవార్త:** కర్ణాకట రాష్ట్రంలో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా, జమ్మికుంట చౌరస్తాలోఓ పట్టణ, మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారస్తులకు స్వీట్లు, మిఠాయిలు పంచి డప్పు చప్పులతో కేరింతలతో ఘనంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా కాంగ్రెష్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ చైర్మన్ పత్తి క్రిష్ణా రెడ్డి, మండల అధ్యక్షులు పుల్లూరి సదానందం, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక, శివకుమార్ గౌడ్, మాజీ బ్లాక్ అధ్యక్షులు గూడేపు సారంగపాణి, ఎన్ఎస్‌యుఐ జిల్లా జనరల్ సెక్రటరీ ఎండి.ఇమ్రాన్, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ స్జు, మాజీ ఫిషర్ చైర్మన్ పింగిలి రాకేష్, ఎండి.సలీం, కనుమల్ల రామక్రిష్ణ, చిట్యాల శంకర్, మండ అశోక్ గౌడ్, అయోధ్య గౌడ్, సన్నీ, మల్లేశం, చెరుకు సంపత్, ఎండి.మున్నా, చంచాల శ్రీనివాస్, శ్రీధర్‌పటేల్, సాయి తదితరులున్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

**- పెద్దపల్లి ఎస్ఐ అర్కుటి మహేందర్ యాదవ్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త :** శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తానని పెద్దపల్లి ఎస్ఐ అర్కుటి మహేందర్ యాదవ్ అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో గతంలో మంథని, రామగిరి, బసంతనగర్, పోత్కపల్లిలో ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించి, ఇటీవల బదిలీపై పెద్దపల్లి ఎస్ఐగా బదిలీ అయిన అర్కుటి మహేందర్ యాదవ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని, ప్రజలు భాగస్వామ్యులు కావాలని కోరారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన సమాచారం అందించాలని అన్నారు.



## ముత్తారంలో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

**ముత్తారం, ప్రభాతవార్త:** కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల ముత్తారం మండల కాంగ్రెస్ శ్రేణులు శనివారం మండల కేంద్రంలోని అడవీ శ్రీరాంపూర్ చౌరస్తాలో సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణ సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, బిజెపికి కర్ణాటక ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. రానున్న రోజుల్లో దేశంలో, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంలో ఆ రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌ఛార్జిగా వ్యవహరించిన ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల కృషి ఎంతగానో ఉందని ఆయనకు అభినందనలు అలాగే ఖమ్మంపల్లి గ్రామంలోని భూ లక్ష్మి చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు అల్లం కుమారస్వామి ఆధ్వర్యంలో బాణ సంచా కాల్చి, స్వీట్లు పంచుకొని సంబురాలు జరుపుకున్నారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు కోల విజయ్ గౌడ్, గాధం శ్రీనివాస్, చంద్రమౌళి గౌడ్, అల్లంకుమారస్వామి, బగ్గని మొగిలి, చింతం శేఖర్, రాఘవచారి, చింతం శ్రీనివాస్, మాయ రాములు, పన్నాల సది, అల్లం వెంకన్న, మోసం ఓదెలు, అల్లం సత్యనారాయణ, మోసం సత్తయ్య తదితరులున్నారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుని జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, ప్రభాతవార్త:** బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు 45వ జన్మదిన వేడుకలను శనివారం హుజూరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ రావు కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సంపత్ రావుకు శాలువా కప్పి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజక వర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, హుజూరాబాద్ మండల అధ్యక్షులు రాముల కుమార్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, బిజెపి నాయకులు పల్లె వెంకట్ రెడ్డి, మల్యాల సర్పంచ్ గురుకుంట్ల సాంబయ్య, ఆరెల్లి సంజీవ్, ఎండి.షఫీ, మారం తిరుపతి రెడ్డి, పోతుల సంజీవ్, పల్లెని దేవేందర్ రావు, మౌటం వెంకటేష్, నర్రా మధూకర్ రెడ్డి, మోతే స్వామి, నాసిరోద్దిన్, బొంగోని వెంకటేష్, పిల్లి సతీష్, పుల్ల శోభన్, వడిజె రాకేష్, ఒద్దారపు ప్రవీణ్, బొడ్డు వికా స్ తదితరులున్నారు.



# కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు పట్ల సంబరాలు

**చందుర్తి, ప్రభాతవార్త :**



కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడం పట్ల చందుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, జడ్పీటీసీ నాగం కుమార్ ఆధ్వర్యంలో శనివారం స్వీట్లు పంపిణీ చేసి టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి మత రాజకీయాలను ప్రజలు విశ్వసించలేక తిప్పి కొట్టారన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు కానీ హామీలపై, బిజెపి మత రాజకీయాలను తిప్పికొట్టి కాంగ్రెస్ అధికారంలోకి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలో బిజెపి మత రాజకీయాలను తిప్పికొట్టి కాంగ్రెస్‌ను అక్కడ ప్రజలు గెలిపించారన్నారు. కర్ణాటకలో లాగే ఐక్యంగా ఉండి తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకువస్తామన్నారు. తెలంగాణలో కూడా కర్ణాటక ఫలితాలే ఉత్పన్నమ వుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతపూరి బాలు, నాయకులు బొజ్జ మల్లేశం, ఇందూరి మధు, పులి సత్యంగౌడ్, రాజశేఖర్‌గౌడ్, ప్రసాద్, కనకరాజు, గొట్టె ప్రభాకర్, దారం చంద్రం, బాణాల రవీందర్‌రెడ్డి, దూది శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోరంటాల అటవిలో బేస్ క్యాంప్

**- చెట్లను నరకకుండా పర్యవేక్షణ**

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**

నిబంధనలకు విరుద్ధంగా నరుకుతున్న చెట్లను నియంత్రించేందుకు గంభీరావుపేట మండలం గోరంటాల అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ అధికారులు బేస్ క్యాంప్ ఏర్పాటు చేశారు. అటవీ ప్రాంతంలో పెరిగిన చెట్లను కొంతమంది వ్యక్తులు గత నాలుగు రోజులుగా నరుకుతుండగా చెట్లను రక్షించే క్రమంలో ఐదుగురు సిబ్బందితో అటవీ ప్రాంతంలో బేస్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు శనివారం మండల బీట్ అధికారి రమేష్ తెలిపారు. రేయింబవళ్లు చెట్లను రక్షించే క్రమంలో తమ సిబ్బంది పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇకపోతే ఒకవైపు క్యాంపు ఏర్పాటు చేసి చెట్లను రక్షించే ప్రయత్నం సిబ్బంది చేస్తుండగా మరోవైపు చెట్లను నరికేందుకు కొంతమంది వ్యక్తులు అటవీ ప్రాంతం వైపు వెళుతున్నట్లు సమాచారం. ఉపాధిహామీ పథకంలో ఎంతో కష్టపడి నాటిన మొక్కలు పెరిగిన క్రమంలో వాటిని కొంతమంది వ్యక్తులు నరికివేయడం దారుణమని ప్రాంత గ్రామస్తులు మండిపడుతున్నారు. అటవిని కాపాడుకోవాల్సింది పోయి పెరిగిన చెట్లను నరికితే ఉపేక్షించేది లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పెరిగిన చెట్లను నరకడం మానుకోవాలని కోరుతున్నారు.

# 24 గంటల్లో విధుల్లోకి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం

**- మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండల కేంద్రంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం యాదవ సంఘం నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండి దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ ఎస్ఐ అనిల్ యాదవ్‌ను సస్పెండ్ చేయడం కరెక్ట్ కాదని పేర్కొన్నారు. నిజానిజాలు తెలుసుకోకుండా ఓ అధికారిని సస్పెండ్ చేయడం ఏంటని ప్రశ్నించారు. విచారణ చేయకుండా విధుల నుండి తొలగించడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ఎస్ఐ అనిల్ జగిత్యాల జిల్లాలో పనిచేసిన మంచి పనులు అక్కడి ప్రజలందరికీ తెలుసని వెల్లడించారు. అలాంటి వ్యక్తిని నిర్దాక్షిణ్యంగా సస్పెండ్ చేయడం సరికాదని, యాదవులను అణచివేసే కుట్రలు చేస్తే సహించేది లేదని తెలిపారు. ఎస్ఐ అనిల్‌ను 24 గంటల్లో విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే పల్లె నుండి పట్నం దాక పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, మోతె మహేష్ యాదవ్, బండ అంజయ్య యాదవ్, కోశాధికారి గోగు మల్లేష్ యాదవ్, వర్కల మల్లేష్ యాదవ్, తిరుపతి యాదవ్, శ్రీనివాస్, దొంతుల చంద్రం యాదవ్, సాయి యాదవ్, బొప్పన కరుణాకర్ యాదవ్, జక్కుల కొమురయ్య యాదవ్, సింగర్‌వేణి లచ్చయ్య యాదవ్, భాస్కర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# కర్ణాటక ఫలితాలే తెలంగాణలో రిపీట్

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల తంగళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ దేశ ప్రజలలో మార్పు మొదలైందని అన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ దేశ ప్రజలందరినీ సంఘటితం చేశారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రతి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడానికి ఇది నాంది అన్నారు. బిజెపి పార్టీని కన్నడ ప్రజలు తన్ని తరిమిర్రు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా కర్ణాటక సీన్ రిపీట్ కాక తప్పదని వెల్లడించారు. రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడాలని తెలిపారు. అనంతరం రాహుల్‌గాంధీ రేవంత్‌రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు

# ఘనంగా యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండలంలోని పద్మనగర్‌లో వున్న శ్రీనివాస చారిటబుల్ ట్రస్టు వృద్ధాశ్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బాబురావు యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధులకు శనివారం జిల్లా యాదవ సంఘం నేతలు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబురావు యాదవ్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు ఏటీ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు వీరవేణి మల్లేష్ యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఆసరి బాలరాజు యాదవ్, ఉపాధ్యక్షులు మిరాల శ్రీనివాస్ యాదవ్, వాశం మల్లేశం యాదవ్, మహేందర్ యాదవ్, మల్లికార్జున యాదవ్, జడల రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.






# లీకు బాగయ్యేదెప్పుడు...

**సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :**



చంద్రంపేట ఎక్స్‌రోడ్డు వద్ద సిరిసిల్ల ప్రధాన రహదారిపై గత కొన్ని నెలలుగా మిషన్ భగీరథ పైప్ లీకు కావడంతో భారీగా నీరు రోడ్డుపై నిల్వ ఉండి మురికి కూపంలా తయారైంది. ఇక్కడే ఉన్న దుకాణాల్లోకి వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉంది. గుంతను పూడ్చడానికి రాక్ డస్ట్ పోసినప్పటికీ దానిని చదును చేయలేదు. నీటి గుంతలో చెత్తా చెదారం పేరుకుపోయి మురికి కూపంలా తయారైంది. పైప్‌లైన్ లీకేజీ బాగు చేయాలని వాహనదారులతో పాటు దుకాణదారులు కోరుతున్నారు.

# గంజాయి కేసులో ముగ్గురి రిమాండ్

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

గంజాయి సేవిస్తూ పట్టుబడిన కేసులో ముగ్గురు వ్యక్తులను రిమాండ్ చేసి తహసీల్దార్ సమక్షంలో పంచనామా నిర్వహించినట్లు తంగళపల్లి సేఐ లక్ష్మారెడ్డి తెలిపారు. మండలంలోని మండేపల్లి గ్రామంలో కేసీఆర్ నగర్ సమీపంలో ముగ్గురు వ్యక్తులు మస్పేట గణేష్, రాందిన్ అమర్నాత్, గుగులోతు నితిన్ అనే ముగ్గురు వ్యక్తులు గంజాయి సేవిస్తూ పట్టుబడగా సీఐ ఉపేందర్ ఆధ్వర్యంలో వారిని తహసీల్దార్ సమక్షంలో పంచనామా నిర్వహించి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. వీరికి గంజాయి సరఫరా చేసిన వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు ఎండీ ఫరూఖ్, శ్రీనివాస్, హోంగార్డు తిరుపతి పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న నాస్కాబ్ చైర్మన్

**- చిన్నారులను ఎత్తుకొని అప్యాయంగా పలకరిస్తూ...**

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**



గంభీరావుపేట మండలం లింగన్నపేట నర్మాల గ్రామాలలోని శ్రీనివాసరావు కూతురి వివాహం రమేష్ కూతురు వివాహ వేడుకల్లో శనివారం నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ వివాహ వేడుకల్లో ఉన్న ఇద్దరు చిన్నారులను రవీందర్‌రావు కొద్దిసేపు ఎత్తుకొని వారిని ఆప్యాయంగా పలకరించారు. ఆయన వెంట సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, బిఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, నర్మాల సర్పంచ్ ఎడబోయిన రాజు, నాయకులు రాజేందర్, పిట్ల శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ సప్లమెంటరీ ఫీజు గడువు ఈ నెల 16

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**

ఇంటర్మీడియెట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫీజు గడువు ఈ నెల 16 వరకు ఉన్నట్లు గంభీరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ శనివారం తెలిపారు. ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరంలో ఫెయిల్ అయిన విద్యార్థులు చివరి గడువు రోజు నాలుగు గంటల లోపు ఫీజు చెల్లించాలని కోరారు. ద్వితీయ సంవత్సరం ఫెయిల్ అయిన విద్యార్థులు ఖచ్చితంగా ఫీజు చెల్లించాల్సి ఉంటుందని ఇంటర్ ప్రథమ విద్యార్థులు పాసై తక్కువ మార్కులు వచ్చి ఇంప్రూవ్‌మెంట్ కట్టే విద్యార్థులు సబ్జెక్టు వారీగా ఫీజు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత అధ్యాపకులను తెలుసుకోవాలని కోరారు.

# సర్కార్ ఆదేశాలు బేకాతర్... మందుబాబుల జేబులకు చిల్లులు

## 10రోజులు గడుస్తున్న మద్యం అమ్మకాలపై ధరలు తగ్గించని బ్రాండి షాపు యజమానులు





**జమ్మికుంట, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, మద్యం ధరలు రేపటి నుండి పెరుగుతున్నాయని, సాయంత్రం పూట అనౌన్స్ చేయడంతో అర్ధరాత్రి నుండి పెంచిన ధరలు అమలు చేసే మద్యం దుకాణం వ్యాపారులు అదే రోజు అర్ధరాత్రి 12.00 గంటల నుండి పాత స్టాక్‌పై కొత్త ధరలు పెంచి అమ్మకాలు నిర్వహిస్తారు. 9సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వంలో మొదటిసారిగా మద్యంపై ధరలు తగ్గించిన బ్రాండి షాపు యజమానులు ఇప్పటి వరకు 10రోజులు కావస్తున్న ఒక్కరూపాయి కూడా తగ్గించకుండా పాత ధరలపైనే యధావిధిగా అమ్మకాలు నిర్వహిస్తున్నారు. దీనితో మందుబాబుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. ఈ నెల 5వ తేదిన తెలంగాణ సర్కార్ ఈ నెల 04.05.2023 నాడు టిఎస్‌బిసి ఎల్1-2023-24 జివో రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ స్టేట్ బేవరిస్ కార్పోరేషన్‌కు ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎక్సైజ్ సూపరిండింట్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లు ఉన్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్లకు జివో జారీ చేసారు. అయినప్పటికి జమ్మికుంట ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయ పరిధిలో 16 బ్రాండి షాపులు, హుజురాబాద్ ఎక్సైజ్ కార్యాలయ పరిధిలో 17 బ్రాండీ షాపులు, కమలాపూర్ పరిదిలో 7 బ్రాండీ షాపులు పాత ధరలపైనే నేటికి అమ్మకాలు నిర్వహిస్తుండడంతో మద్యం ప్రియులు గగ్గోలు పెడుతున్నారు. ధరలు పెంచగానే ఆ వెంటనే అమలు చేసే బ్రాండి షాపులు, ధరలు తగ్గించి వారం రోజులు దాటిన ఎందుకు ధరలు తగ్గించడం లేదని బ్రాండి షాపుల వద్ద కౌంటర్ల వద్ద వాగ్వాదానికి దిగుతున్నారు. క్వాటర్ బాటిల్‌పై 10రూపాయలు, హాఫ్ బాటిల్‌పై 20రూపాయలు, ఫుల్ బాటిల్‌పై 50 రూపాయలు తగ్గించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన హుజురాబాద్ నియోజకవర్గంలో బ్రాండి షాపు యజమానులు బేకాతరు చేస్తున్నాయి. ఎండకాలం బీర్ బాటిల్‌పై ఒక్కరూపాయి కూడా తగ్గించకపోవడంతో మండుటెండలో చల్లగా తాగే మందు బాబులు మేము ఏం అన్యాయం చేసాం అంటూ వాపోతున్నారు. బ్రాండి షాపులలో ఈ నెల 4వ తారీఖు ముందు కొనుగోలు చేసిన మద్యం నిల్వలతో పాటు ఈ వారం రోజులలో కొత్తగా 4-5 లారీల సరుకు రావడం జరిగిందని, వచ్చిన కొత్త స్టాకుకు బ్రాండి షాపుల యజమానులు ప్రభుత్వ ఆధేశాల మేరకు మద్యం ప్రియులు కొనుగోలు చేసే మందు బాటిళ్లపై 10-20-40 రూపాయల చొప్పున తగ్గించవల్సి ఉంటుందని మందు ప్రియులు వాపోతున్నారు. ఎదిఏమైనప్పటికి ఎక్సైస్ శాఖ అధికారుల లోపబూయిష్టమైన విధానాల వల్ల మందుబాబులు మద్యం కొనుగోళ్లవిషయంలో తీవ్రంగా నష్టపోతున్నారు. ధరలు హెచ్చింపు అంటే గంట సేపట్ల అమలవుతాయి.. ధరలు తగ్గింపు అంటే 10రోజులు గడుస్తాయా అంటూ ఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వ ఉత్తర్వులను ఖాతరు చేసి మందు ప్రియులలో ఉత్సాహం నింపి వారికి ఆర్థికంగా లాభం జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని మందు ప్రియులు డిమాండ్ చేస్తున్నారు.

**ఎక్సైజ్‌సిఐ యండి అక్బరోద్దిన్ వివరణ..:** రాష్ట్ర ప్రభుత్వం మద్యం బాటిల్‌పై ప్రభుత్వం విధించిన నిబందనలకు లోబడి మద్యం బాటిళ్లపై ఎక్కడ బ్రాండి షాపుల యజమాన్యాలు రూపాయి కూడా తగ్గించడంలేదని మందుబాబులు నిలదీస్తున్నారని,... ప్రశ్నిస్తున్నారని..? జమ్మికుంట ఎక్సైజ్ సిఐ యండి అక్బరోద్దిన్‌ను ప్రభాతవార్త ప్రశ్నించగా ప్రభుత్వం జారీచేసినఉత్తర్వులు తమకు అందాయని, బ్రాండి షాపుల యజమానులు అంతకుముందే కొనుగోలు చేసిన మద్యం నిల వ్యలు పాత ధరలకు అమ్ముకుంతున్నారని అయన తెలిపారు. బ్రాండిషాపుల వద్ద 5తారీఖు నుండి వచ్చిన కొత్త స్టాకులకు తగ్గించిన ధరలే వర్తిస్తాయని తమ సర్కిల్ పరిధిలోని 16 బ్రాండి షాపులకు ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లను, కానిస్టేబుళ్లను విచారణకు ఆధేశించానని, మద్యం కొనుగోలుదారుల నుండి ఎలాంటి ఫిర్యాదు వచ్చిన పరిశీలిస్తానని సిఐ అక్బరోద్దిన్ వివరించారు.


TELANGANA STATE BEVERAGES CORPORATION LIMITED

# కర్ణాటక ఎలక్షన్ల ఫలితాలతో దేశ రాజకీయాలలో పెనుమార్పు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
- గోదావరిఖనిలో విజయోత్సవ ర్యాలీ
- సోనియా, రాహుల్ గాంధీల చిత్ర పటాలకు పాలాభిషేకం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కర్ణాటక ఎలక్షన్ల ఫలితాలతో దేశ రాజకీయాలలో పెనుమార్పు రానుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించిన సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ కార్పోరేషన్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు తాళ్లపల్లి యుగేంధర్ ఆధ్వర్యంలో శనివారం సంబురాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గోదావరిఖనిలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాణ సంచా కాల్చి, స్వీట్లు పంచారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కుల మతాల పేరుతో విభజించి పాలించాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, కర్ణాటక ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. సామాన్యులు మోయలేని విధంగా నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ సరైన సమయంలో బిజెపి ప్రభుత్వానికి కర్ణాటక ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్పోరేటర్లు కాలువ లింగస్వామి, మాదరబోయిన రవి కుమార్, మహాంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, గాదం విజయానంద్, సనా ఫక్రుద్దీన్, నగునూరి సుమలత రాజు, దొంతుల లింగం, నజీమోద్దిన్, గట్ల రమేష్, వీరబోయిన రవి యాదవ్, దూళికట్ట సతీష్, కొప్పుల శంకర్, వుమ్మెంతల దేవేందర్ రెడ్డి, మేకల పోశం, పంజా శ్రీనివాస్ తదితరులున్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణానికి చెందిన గడ్డం లింగారెడ్డి-పద్మల కూతురు సంద్యారెడ్డి-సాయిచరణ్‌రెడ్డిల వివాహ వేడుకకు జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామితో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీన్,వారివెంట జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్‌కుమార్,జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షులు రామ్‌రెడ్డి,మరిపెల్లి సత్యం,గడ్డం శేఖర్‌రెడ్డి,కస్తూరి సత్యం,తదితరులు పాల్గొన్నారు.

# దేవుళ్ళ పేరుతో బిజెపి రాజకీయాలు

- జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమ్మెకు మద్దతు
- చత్తీస్‌ఘడ్‌కు టికెట్లు బుక్ చేశా..వినోద్ కుమార్‌కు దమ్ముంటే రావాలి
- కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్



**సిరిసిల్ల బ్యూరో, మే 07, ప్రభాతవార్త :** దేవుళ్ళ పేర్లతో బిజెపి రాజకీయాలు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ మండి పడ్డారు. శనివారం సిరిసిల్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఆది శ్రీనివాస్‌తో కలిసి పొన్నం విలేకరులతో మాట్లాడుతూ బండి సంజయ్ హిందు ఏక్తాయాత్రను కరీంనగర్‌లో నిర్వహిస్తున్నాడని గత ఏడాది జరిపిన యాత్రలో మసీదులు తవ్వుదామని ప్రకటించారని తెలిపారు. మతాన్ని, దేవుళ్ళను రాజకీయాలకు ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. హిందు ఏక్తాయాత్ర బండి సంజయ్ సొంత యాత్ర అని ఆరోపించారు. వేములవాడ దేవస్థానానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తాము పోరాటం చేశామని గుర్తు చేశారు. కర్నాటక రాష్ట్రంలో భజరంగ్‌దళ్ పేరుతో రాజకీయం చేశారని, మతం పేరుపై ఎన్నికలకు వెలితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కరీంనగర్ ఎంపిగా సంజయ్ సిరిసిల్లకు ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. నేత కార్మికుల సమస్యలు పరిష్కరించలేదని, వేములవాడ, కొండగట్టు ఆలయాలకు కూడ ఏం చేయలేదని తెలిపారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నియంతృత్వ దోరణితో వ్యవహరిస్తూ సమ్మెను అణచి వేయడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. నర్సంపేటలో జూనియర్ పంచాయితీ కార్యదర్శి చనిపోవడం బాదకరమని, ఆత్మహత్యలు చేసుకోవద్దని తాము మద్దతుగా ఉన్నామని తెలిపారు. రైతుల కోసం చత్తీస్‌ఘడ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని తెలిపారు. చత్తీస్‌ఘడ్‌లో ఏం చేసిందో చూపిస్తానని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ అక్కడికి రావాలని సవాల్ చేశారు. ఆయనతో పాటు తనకు రైల్వే టికెట్టు బుక్ చేశానని దమ్ముంటే రావాలని సవాల్ చేశారు. రైతుల విషయంలో బిఆర్ఎస్ దేశానికి ఆదర్శమంటూ వినోద్‌కుమార్ మాట్లాడుతున్నారని చత్తీస్‌ఘడ్‌లో రైతులు పడించిన దాన్యానికి క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ ఇస్తుందని తెలిపారు. రైల్‌లో ఇబ్బంది అయితే విమానంలో కూడ తీసుకెళ్లి అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న వాటిని చూపిస్తానని తెలిపారు. వినోద్‌కుమార్ కుట్రతో సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్‌ను వరంగల్‌కు తీసుకుపోయారని ఆరోపించారు. ఈ సమావేశంలో డిసిసి అద్యక్షులు ఆది శ్రీనివాస్, జిల్లా మాజీ అద్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ అద్యక్షులు సంగీతం శ్రీనివాస్, ఎస్సీ సెల్ అద్యక్షులు ఆకునూరి బాల్‌రాజు, మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు కాముని వనిత, యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు సంగీతం శ్రీనాథ్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు సూర దేవరాజ్, నాయకులు తిరుపతి, షేక్ రియాజ్, మంగ కిరణ్, బాలకృష్ణయ్య, చొప్పదండి ప్రకాష్, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో కాంగ్రెస్ సంబరాలు

**కొడిమ్యాల,ప్రభాతవార్త :** కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి,మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ముత్యం శంకర్,వార్డు సభ్యులు ప్రసాద్,జితేంధర్‌రెడ్డి,ఎంపిటిసి జామల్పూరి రాజేంధర్,ప్యాక్స్ డైరెక్టర్ కాడారి మల్లేషం,,నాయకులు గడ్డం చంద్రమోహన్‌రెడ్డి, ముమ్మాడి స్వామి,జంగ మల్లేషం,దోమకొండ నర్సయ్య,కోగురి లచ్చయ్య, కిరణ్, రాజమల్లు, సలాం,యూత్ కాంగ్రెస్ సభ్యులు వెంకీ సోమ, సాయి, రంజిత్, శశి, వినయ్, వివేక్, రాజు, నగేష్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.



# మల్కపేట ప్రాజెక్ట్ భూసేకరణ పనుల్లో వేగం పెంచాలి

- ప్రాజెక్ట్,రెవెన్యూ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలి
- మిగిలిన పది శాతం పనులు త్వరతగతిన పూర్తి చేయాలి
- మల్కపేట ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం
- ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు



**కోనరావుపేట, ప్రభాతవార్త:** మల్కపేట ప్రాజెక్ట్ నిర్మాణంలో కుడి, ఎడమ కాల్వల పనుల్లో మిగిలిన భూ సేకరణ పనుల్లో వేగం పెంచాలని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కోనరావుపేట మండలం మల్కపేట రిజర్వాయర్ అతిథి గృహంలో ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎన్.వెంకటేశ్వర్లు, ఈఈ శ్రీనివాస్‌రెడ్డితో పాటు ప్రాజెక్ట్ అధికారులు,కాంట్రాక్టర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పనుల పురోగతి, మిగిలిన పనుల జాప్యం, భూ సేకరణ అంశాల పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ.504 కోట్ల వ్యయంతో మల్కపేట ప్రాజెక్ట్ నిర్మాణంతో పాటు నిమ్మపల్లి ప్రాజెక్ట్ స్థిరీకరణ కోసం రూ.163 కోట్ల వ్యయంతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. మల్కపేట ప్రాజెక్ట్ పూర్తి అయితే 30వేల ఎకరాలకు, అదేవిధంగా నిమ్మపల్లి ప్రాజెక్ట్ ద్వారా మరో 10 వేల ఎకరాలకు సాగు నీరందుతుందన్నారు.ఈ రెండు ప్రాజెక్ట్‌ల ద్వారా కోనరావుపేట మండలం మరో కొనసీమగా మారుతోందన్నారు. దీంతో ఈ ప్రాంతం నుంచి వలసలను పూర్తిగా నియంత్రించ వచ్చాన్నారు. మరి కొద్ది రోజుల్లోనే మల్కపేట ప్రాజెక్ట్ పనుల్లో మిగిలిన పది శాతం పనులను పూర్తి చేసి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నామని అన్నారు. ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాల్వల నిర్మాణంలో కావాల్సి న మిగిలిన భూ సేకరణను ప్రాజెక్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనులను పది రోజుల్లో పూర్తి చేసి, నిర్మాణం పనులు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఎగ్లాస్‌పూర్,శివంగాళపల్లి, మరిమడ్ల లిఫ్ట్ పనులను పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్యాకేజీ 9 ద్వారా మల్కపేట ప్రాజెక్ట్ అందుబాటులోకి వస్తే, వేములవాడ నియోజకవర్గంలోని వేములవాడం మండల చంద్రగిరి, జయవరం, లింగంపల్లి,మారుపాక, తిప్పాపూర్ గ్రామాల్లో 5వేల 600 వందల ఎకరాలు, కోనరావుపేట మండలం ధర్మారం, కనగర్తి, కొలనూర్, పల్లిమక్త, సుద్దాల, మల్కపేట, మర్తన్‌పేట, నాగారం, నిజామాబాద్, రామన్నపేట గ్రామాలకు 25 వేల 694 ఎకరాలకు, అదేవిధంగా నిమ్మపల్లి ప్రాజెక్ట్ స్థిరీకరణతో మరో 10 వేల ఎకరాలకు సాగునీరందుతుందున్నారు. ప్రాజెక్ట్ మిగిలిన 10 శాతం పనులు 20 రోజుల్లో పూర్తి చేయడానికి పూర్తి ప్రణాళిక సిద్ధం చేయాలని ఈఈ శ్రీనివాస్‌రెడ్డిని ఆదేశించారు. ఎంపీపీ చంద్రయ్యగౌడ్,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య,రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు ప్రతాపరెడ్డి, సెస్‌వైస్ చైర్మన్ తిరుపతి, సర్పంచ్‌లు శ్రీనివాస్,సురేష్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# ఆర్ఎఫ్‌సిఎల్ బాధితున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ

- మెరుగైన వైద్యం చేయించి, ఆయన దగ్గర తీసుకున్న డబ్బులు తిరిగి ఇప్పించాలి
- రాష్ట్ర మంత్రి కెటిఆర్‌ను డిమాండ్ సోమారపు
- అవసరమైతే బాధితునికి అండగా ఉండి డబ్బులు ఇప్పిస్తాం
- బాధితులకు భరోసా ఇచ్చిన భాజాపా నాయకులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)లో ఉద్యోగాల కోసం డబ్బులు దళారులకు ఇచ్చి మోసపోయిన బాధితుడు చెరుకుతోట శ్రీనివాస్ ఆత్మహత్యకు యత్నించి, ప్రస్తుతం గోదావరిఖని పట్టణంలోని మమత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు శనివారం రామగుండం మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ చికిత్స పొందుతున్న చెరుకు తోట శ్రీనివాస్‌ను పరామర్శించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ అమాయక నిరుద్యోగ యువకుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి, కోట్లాది రూపాయల కుంభ కోణం చేశారని, ఇందులో ప్రధానంగా ఎమ్మెల్యే బంధువులు, సన్నిహితులు ఉన్నాయని ఆయన ఆరోపించారు. అంతర్గాం మండలం ముర్మూర్ గ్రామానికి చెందిన ఆర్ఎఫ్‌సిఎల్ ఎరువుల కర్మాగారం బాధితుడు చెరుకు తోట శ్రీనివాస్ మందు తాగి ఆత్మహత్యా యత్నం చేసుకున్నాడని, గోదావరిఖని మమత





ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న కండీషన్‌లో ఉన్న చెరుకుతోట శ్రీనివాస్‌ను, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. డాక్టర్‌తో ట్రీట్మెంట్ గురించి మాట్లాడి అయిన మొత్తం ఖర్చును అనా పైసతో సహా ముట్ట చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మంత్రి కెటిఆర్ మొన్న బిఆర్ఎస్ పార్టీ నవ నిర్మాణ బహిరంగ సభలో చిన్న చిన్న తప్పులు చేస్తే కడుపులో పెట్టుకోవాలని నీతి వ్యాక్యలు చెప్పి వెళ్లినాడని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే రామగుండంకు ఒరగబెట్టింది ఏమీ లేదని, బిఆర్ఎస్ నాయకుల చేత మోసపోయిన ఆర్ఎఫ్‌సిఎల్ కార్మికుల బాధలు మీకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మోసం చేసిన నాయకులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు మొత్తం డబ్బులు అనా పైసలతో సహా బాధితులకు ఇప్పించాలని మంత్రి కెటిఆర్‌ను ఆయన డిమాండ్ చేశారు. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు న్యాయం జరగని యెడల బిజెపి ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు అండగా ఉండి, వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతుందనిఅన్నారు. ఆయన వెంట బిజెపి రామగుండం నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ ముదిరాజ్, మామిడి వీరేశం, గాండ్ల స్వరూప, అందె రాజ్‌కుమార్, బండారి శ్యాం, దాసరి కిషోర్ పటేల్, భాషబోయిన వాసు, బుంగ మహేష్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** కర్ణాటక ఎన్నికల పలితాలలో కాంగ్రెస్ పార్టీ అఖండ మోజర్టీతో గెలుపొందినందుకు సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కర్ణాటలో ప్రజలు అభివృద్ధి కావాలంటు కాంగ్రెస్ పార్టీకి భారీ మోజార్టితో గెలిపించడం జరిగిందన్నారు.దేశంలో ప్రజలందరు మత రాజకీయాలకు ఓట్లు వేయారని కర్టాటక ప్రజలు నిరుపించారని అన్నారు.దక్షిణదిలో కాంగ్రెస్ పార్టీ విజయం ప్రారంభమైందని అన్నారు. టపాసులు కాల్చి స్వీట్లు పంచుకొని పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ అద్యక్షుడు అకునూరి బాల్‌రాజ్, మహిళ కాంగ్రెస్ పార్టీ మహిళ అద్యక్షురాలు కాముని వనిత, సంగీతం శ్రీనాథ్, బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజు, రియాజ్, బాలకృష్ణయ్య, మంగ కిరణ్, చోటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసాయిబాబ ఆలయ 33వ వార్షికోత్సవ వేడుకలు





**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని షిర్డీ శ్రీసాయిబాబా భక్త సమాజం ఆధ్వర్యంలో శ్రీసాయిబాబా ఆలయంలో బాబా విగ్రహ ప్రతిష్టాపన 32వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 33వ వ వార్షికోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అఖండ పవిత్రాగ్ని స్థాపన అత్యంత వైభవంగా చేపట్టారు. ఉదయం 5గంటల నుండి రాత్రి 8గంటల వరకు ప్రత్యేక పూజలు, విశేష కార్యక్రమాలు, పతాకావిష్కరణ, ధుని హోమం, కలశ పూజ, ప్రత్యేక అభిషేకాలు, పల్లకి సేవలు జరిపారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమె మ్మల్యే, ఆలయ గౌరవాధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టకోగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు అనూప్‌రావు, కోరుట్ల బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సి పల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఆలయ అధ్యక్షుడు చిదురాల భూమయ్య, ఉపాధ్యక్షులు చిలువేరి విద్యాసాగర్, కార్యదర్శి వొద్దినేని పురుషోత్తమరావు, సహాయ కార్యదర్శులు పోతని ప్రవీణ్, కోటగిరి నాగభూషణం, కోశాధికారి లక్ష్మయ్య, సలహాదారు రాజేశ్వర్, కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో బంద్ విజయవంతం

- జాబితాపూర్,ధర్మారం గ్రామాల్లో నిరసన



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల ఆర్టీసి బస్సులో జరిగిన ఇన్సిడెంట్‌పై పోలీసు ఉన్నతాధికారులు రూరల్ ఎస్సైగా ఉన్న అనిల్‌ను సస్పెండ్ చేస్తూ ఆర్డర్ జారీ చేసిన విషయం తెలిసిందే.సస్పెండ్ అయిన ఎస్సైకి మద్దతుగా విశ్వహిందూ పరిషత్,బజరంగ్‌దళ్ హింధూధార్మిక సంస్థలు పలు వ్యాపార సంఘాలు శనివారం జగిత్యాల బంద్‌కు పిలుపునిచ్చాయి.విశ్వహిందూ పరిషత్,బజరంగ్‌దళ్,హిందూ సంఘాల నాయకులు తెల్లవారు జామున ఆర్టీసి బస్సు డిపో వద్ద బైఠాయించారు.బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు.మరికొందరు స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు.ఇదిలా ఉండగా జగిత్యాల రూరల్ గ్రామమైన జాబితాపూర్,ధర్మారం గ్రామాల ప్రజలు ఎస్సై అనిల్‌కుమార్ యాదవ్ సస్పెన్షన్ ఎత్తివేయాలని నిరసిస్తూ రోడ్డుపై ధర్నా చేపట్టారు.దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.అయితే ఈ బంద్‌కు తనకు ఎలాంటి సంబంధం లేదని సస్పెండ్ అయిన ఎస్సై అనిల్ వీడియో ద్వారా ఇప్పటికే స్పష్టం చేశారు.జగిత్యాల పట్టణంలో బంద్ సంపూర్ణంగా కొనసాగింది.వ్యాపార సంస్థలు,బ్యాంకులు,పెట్రోల్ బ్యాంకులు,హోటళ్లు మూసివేశారు.దుకాణాలను వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా షాపులు మూసివేసి బంద్‌కు మద్దతు తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జగిత్యాల డిఎస్పీ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

# నిలువ నీడకు నోచుకోని ఆటో కార్మికులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద కొన్నేళ్లుగా కొనసాగుతున్న ఆటో స్టాండ్ వద్ద విపరీతమైన ఎండలు పెరిగిపోవడంతో ఆటోకోసం వేచి చూసే ప్రయాణికులతో పాటు ఆటో డ్రైవర్లకు వడదెబ్బ తగలకూడదనే సదుద్దేశ్యంతో ఏర్పాటు చేసిన చలువ పందిరిని ఆర్టీసీ సిబ్బంది బస్టాండ్‌కు అడ్డుగా ఉందని తొలగించారని నిలువ నీడకు కార్మికులం నోచుకోలేదా అని ఆటో యూనియన్ అధ్యక్షుడు శ్రీహరి ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై ఆర్టీసీ డీఎంను వివరణ కోరగా బస్టాండ్‌కు అడ్డుగా ఉందని పందిరిని తీసేయమని చెప్పింది నిజమే కానీ ఆర్టీసీ సిబ్బంది తొలగించలేదని ఆటో వారికే తీసేయమని చెప్పామని అన్నారు.



# బంగారు తెలంగాణలో బలవన్మరణాలు ఇంకెన్నాల్లు: దొంతి

నర్సంపేట, మే 13, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న జూనియర్ ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయకుండా ఇబ్బంది పెట్టడం వల్లనే ఖానాపురం మండలం రంగాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి బూరి సోని ఆత్మహత్య చేసుకుందని నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. ఉద్యోగ భద్రత కోసం ఆత్మహత్య చేసుకున్న బైరి సోని మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం నిర్ణయించిన నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కార్యదర్శులకు ప్రభుత్వం నిర్ణయించిన నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలం గడువు పూర్తి ఐన తర్వాత కూడా రెగ్యూలర్ చేయకపోవడం సిగ్గుచేటని గ్రామపంచాయతీ అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల కష్టం వల్లనే తెలంగాణకు అవార్డ్స్ వచ్చాయని గ్రామ పంచాయతీల అభివృద్ధిలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పాత్ర చాలా ముఖ్యమని చాలిచాలని జీతాలతో ఉద్యోగం చేస్తున్న జూనియర్, ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులను రెగ్యూలర్ చేయకుండా ప్రభుత్వం వారి జీవితాలతో చెలగాటం ఆడుతుంది అని అందువల్లనే కార్యదర్శులు సమ్మెకు దిగి ప్రభుత్వంతో పోరాటం చేస్తున్నారని వారికీ కనీసం టెంట్ వసుకొని సమ్మె చేసుకునే అవకాశం కల్పించకపోవడం బాదాకరమని కార్యదర్శులు శాంతియుతంగా న్యాయమైన పోరాటం చేస్తున్నారని



అలాంటి వారిని సమ్మె విరమించకపోతే ఉద్యోగాల నుండి తొలగిస్తామని ప్రభుత్వం నోటీసులు ఇచ్చి బయపెట్టడం, చర్చల పేరుతో పిలిచి అవమానించడం సరైందని కాదన్నారు. వెంటనే ప్రభుత్వం సోని కుటుంబాన్ని అన్నివిదాల ఆదుకోవడంతో పాటు పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను నెరవేర్చాలన్నారు. తీ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, నర్సంపేట మండల అధ్యఓఉడు బానోతు లక్ష్మణ్‌నాయక్, దుగ్గొండి మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, కోల చరణ్, నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నల్లబెల్లి, మే 13, ప్రభాతవార్త

మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామానికి చెందిన పెంతల కమలమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి శనివారం పరామర్శించడంతో పాటు మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలిపారు. వీరి వెంట నల్లబెల్లి, నర్సంపేట, దుగ్గొండి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, బానోతు లక్ష్మణ్‌నాయక్, ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్, ఇఫ్తారి శేఖర్‌గౌడ్, పార్టీ ఉపాధ్యక్షులు పెంతల కొమురారెడ్డి, నాయకులు బత్తిని మల్లయ్య, రాజ సమ్మయ్య, పైడి, కుమారస్వామి, ఎరుకలి నరేష్, తదితరులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



నర్సంపేట, మే 13, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని పట్టణ కాంగ్రెస్ నాయకులు అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో భారీ విజయం సాధించిన సందర్భంగా దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీతో పెద్దఎత్తున బాణా సంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. రాహూల్‌గాంధీ నాయకత్వంలో విజయడంకా ప్రారంభమైందని, ఇక నుండి ప్రతి రాష్ట్రంలో జరుగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో..

కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ విజయం సాధించింది. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం బాణా సంచా పేల్చి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్‌నాయక్ మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ విజయం చరిత్రలో నిలచిపోయిందన్నారు. త్వరలో జరుగబోయే రాష్ట్ర అసెంబ్లీ, దేశ పార్లమెంట్ ఎన్నికల్లో ఇలాంటి విజయమే లభిస్తుందన్నారు. కార్యకర్తలు నాయకులు, నూతన ఉత్తేజంతో పార్టీ గెలుపు కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమిరోద్దిన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్య, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఫయాజ్, యూత్‌కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లక్కరాజు, జోరు వీరయ్య, హంస భద్రయ్య తదితరులు ఉన్నారు.

### అక్కల్‌చెడలో..

కాగా అక్కల్‌చెడ గ్రామంలో సైతం సర్పంచ్ తూటి పావని రమేష్, ఉపసర్పంచ్ బానోతు వీరన్ననాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్ ఆధ్వర్యంలో బానాసంచా పేల్చి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లావద్య వెంకన్న, పెద్దమ్మల రాజేందర్, భూక్య సురేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు చిలుక రామక్క, బాలాజీ, భీమా, రవి తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో..

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బాణాసంచా పేల్చి సంబురాలను ప్రారంభిస్తున్న టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ పార్టీ బలపడిందని దేశం కాంగ్రెస్ వైపు చూస్తుందని ఈ కార్ణటక ఎన్నికల ఉదాహరణ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, లావుడియా తిరుమల నాయక్, రాచకొండ రఘు, గై లక్ష్మణ్, రావుల మైపాల్ రెడ్డి, జాటో భిక్షపతి, శివకుమార్, ఈదునూరి దిలీప్, భాను ప్రకాష్, రవి తదితరులు పాల్గొన్నారు.

### నల్లబెల్లిలో..

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిక మెజారిటితో గెలుపొంది. ప్రభుత్వాన్ని చేజిక్కించుకోవడంతో మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు శనివారం అంబరాన్ని అంటాయి. ముందుగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బస్టాండు కూడలిలో బానా సంచా పేల్చి మిఠాయి పంపిణి కార్యవక్రమం చేపట్టారు. రాభోయే తెలంగాణ రాష్ట్రంలోని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దీనికి నిదర్శనం కర్ణాటక ఎన్నికలే అని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అశ్రు నయనాల మధ్య సోని అంత్యక్రియలు



నర్సంపేట, మే 13, ప్రభాతవార్త

ఖానాపురం మండలం లింగాపురం గ్రామ పంచా యతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తూ శుక్రవారం ఆత్మ హత్యకు పాల్పడిన బైరి సోని అంత్యక్రియలు నర్సంపేటలో శనివారం అశ్రునయనాలతో ముగిసాయి. రాష్ట్ర ప్రభుత్వ తీరును విమర్శిస్తూ పంచాయతీ కార్యదర్శులు దీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యదర్శులు వెంటనే దీక్షలు విరమించి విధుల్లో చేరాలని లేకపోతే వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తామని చెప్పడంతో మనస్థాపానికి గురైనా సోని శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలోనే క్రిమీసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె చావుకు కారణం రాష్ట్ర ప్రభుత్వమే అని సోని కుటుంబానికి న్యాయం చేయాలంటూ ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు భారీ ఎత్తున నర్సంపేటలో ఆందోళన నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం మార్చురి వద్ద ఆందోలనలు చేసి అధికారుల చొరవతో మృతదేహాన్ని సోని తల్లిగారింటికి పోయారు. శనివారం తోటి పంచాయతీ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రతిపక్ష పార్టీ నాయకులు భారీ సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొన్నారు. పోలీసు బందోబస్తు మధ్య సోని అంత్యక్రియలు ముగిశాయి. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ, ఏఐఎఫ్‌డియు నాయకులు మోడెం మల్లేషం ఈర్లపైడి, ఈరెల్లి రాంచందర్, జనసేనా నాయకులు శివకోటి, బిఎస్‌పి పార్టీ నాయకులు డ్యాగల శ్రీనివాస్ తదితరులు అంతిమయాత్రలో పాల్గొని సోనికి నివాళ్లర్పించారు.

## మృతిడి కుటుంబానికి ప్రమాద భీమా అందించిన కాంగ్రెస్ నాయకులు

నెక్కొండ, మే 13, ప్రభాతవార్త

మండలంలోని నాగారం గ్రామానికి చెందిన బారాజు సత్తయ్య ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందగా కాంగ్రెస్ పార్టీ సభ్యతాకవనికి సంబంధించిన ఇన్సూరెన్స్ రూపాయాలు 2 లక్షల ప్రమాద భీమాను సత్తయ్య కుమారుడు రమేష్‌కు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ శనివారం నెక్కొండ మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోని ప్రతి కార్యకర్తకు పార్టీ సభ్యత్వంతో పాటు నాయకులందరూ అండగా ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల నాయకులు ఈదునూరి సాయికృష్ణ, లావుడియ తిరుమల నాయక్, రాచకొండ రఘు, గై లక్ష్మణ్, బాదావత్ రవి, రావుల మైపాల్ రెడ్డి, బండి శివకుమార్, ఉప్పల అక్ష్మణ్, ఈదునూరి దిలీప్, కొలిశెట్టి భాను, జంపాల శ్రీనివాస్, మండలంలోని వివధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చందూలాల్ జ్ఞాపకాలతో కన్నీరు పెట్టుకున్న మహిళలు

వెంకటాపూర్, మే 13, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండలంలోని వెల్తుర్లపల్లి క్రాస్ వద్ద మాజీ మంత్రి స్వర్గీయ చందూలాల్ జ్ఞాపకాలను గుర్తుచేసుకొని మహిళలు కన్నీరు పెట్టుకున్నారు. మాజీ మంత్రి కుమారుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డా. ప్రహ్లాద్ ఓ వివాహ కార్యక్రమానికి వెళ్లి వస్తుండగా మార్గ మధ్యంలోని వెల్తుర్లపల్లి క్రాస్ వద్ద వాహనాన్ని ఆపి స్థానిక మహిళలను పలకరించాడు. చందూలాల్ జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆయన లేకపోవడం బాధాకరమని కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ప్రహ్లాద్ వెంట బిఆర్ఎస్ నాయకులు మునిగంటి నరేంద్ర చారి తదితరులు ఉన్నారు.

# పేదింటి బిడ్డలకు మేనమామగా ఉండి ఆదుకుంటా

**- భవిష్యత్తు తరాలకు దశదిశ నిర్దేశించేది నేటి విద్యార్థులే**

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



భవిష్యత్తు తరాలకు దశదిశ నిర్దేశించేది నేటి విద్యార్థులేనని విద్యార్థులు వారి లక్ష్యాలను సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అదేవిదంగా మంథని నియోజకవర్గంలోని పేదింటి బిడ్డలకు తానను మేనమామగా ఉండి వారికి అన్నివిధాలుగా అండగా ఉండి ముందుకు నడిపిస్తానని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శనివారం పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో మంథని డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు ఇంటర్, పదవతరగతి పరీక్షల్లో ఉన్నతమైన ర్యాంకులు, మార్కులు సాధించిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలోని బడుగు బలహీన వర్గాల వారి ఓట్లతో 40ఏండ్లు అధికారంలో ఉన్న ఎమ్మెల్యే కుటుంబం పేదబిడ్డల కోసం ఏనాడు ఆలోచించలేదన్నారు, ప్రజల కష్టాలు పట్టించుకోని కుటుంబానికి ప్రజలు ఓట్లువేసి పట్టం కడుతున్నారని ఆయన అన్నారు. అంబేద్కర్ కల్పించిన ఓటుహక్కుతో మంచి నాయకున్ని ఎన్నుకోవాలని సూచించగా మన గురించి పట్టించుకోని కుటుంబాన్ని మనం ఎను న్నకుం టున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ మన బిడ్డల గురించి గొప్పగా ఆలోచన చేసిందన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యావ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. మనబడి కార్యక్రమం ద్వార ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కలి ్పంచి పేదబిడ్డల ఉన్నత చదువులకు చేయూతనందించిందన్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న బిడ్డలే ఉన్నత ర్యాంకులు సాధించారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మెరిట్ విద్యార్థులను అభినందించటం తప్ప వారిగురించి ఆలోచన చేసింది లేదన్నారు. పేదవిద్యార్థుల ఆకలి తీర్చటానికి కళాశాలల్లో మధ్యాహ్నభోజనం ఏర్పాటు చేశామని కళాశాలల్లో వ్యక్తిత్వ వికాసం పెంపోందించే విధంగా మోటివేష్ క్లాసులు ఏర్పాటు చేశామన్నారు. రాబోయే రోజుల్లో పేదవిద్యార్థుల ఉన ్నత చదవుల కోసం తనవంతుగా సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా వ విద్యార్థులకు శాలువాలు కప్పి మెమోంటోలను అందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్‌గౌడ్, పూదరి సత్యనారాయణగౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్‌తో పాటు నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వీవోఏల సమస్యలు పరిష్కారించాలి

**- కొనసాగుతున్న వీవోఏల నిరవధిక సమ్మె**

కోనరావుపేట,ప్రభాతవార్త



దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వీవోఏల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని మండల వీవోఏలు డిమాండ్ చేశారు. శనివారం కోనరావుపేట మండల కేంద్రంలో వీవోఏలు చేపట్టిన నివరధిక సమ్మె నాల్గొ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా చాలి చాలనీ జీతాలతో కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. పలుమార్లు తమ న్యాయమైనా డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని వాపోయారు. ప్రస్తుతం మార్కెట్‌లో నిత్యవసర ధరలన్నీ పెరిగిపోయిన, తమ జీతం మాత్రం పెరగడం లేదన్నారు. కనీసం తమ కష్టానికి రూ.26 వేలు పెంచాలనీ కోరుతున్నామన్నారు. ప్రభుత్వం సంక్షేమాలు ప్రజలకు చేరవేయడంలో తమ పాత్ర కూడా కీలకంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ సమస్యలను సానుకులంగా పరిష్కరించి, న్యాయం చేయాలనీ కోరారు. ఈ దీక్షలో ఎరవెల్లి వజ్రవ్వ, సాగర్, జ్యోతి, పద్మ పాల్గొన్నారు.

# నేడు మాతృమూర్తుల పాద పూజ మహోత్సవం

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి ఆధ్వర్యంలో నిర్వహణ**

గోదావరిఖని, ప్రభాతవార్త.



2023 సంవత్సరం సందర్భంగా 2023 మంది మాతృమూర్తుల పాద మహోత్సవం నేడు జరుగనుంది. ఈ మహోత్సవంను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో ఆదివారం నిర్వహించే మాతృమూర్తుల పాద పూజ మహోత్సవం ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శనివారం పరిశీలించారు. మదర్స్ డే సందర్భంగా అమ్మ జోలపాట సిడిని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మాతృమూర్తుల పాద పూజ మహోత్సవం గత 5 సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని, కొండంత భరోసా అయిన అమ్మను కంటికి రెప్పలాగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతీ కొడుకుపై ఉందని అన్నారు. నేడు ఆదివారం సాయంత్రం 4గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, 2023 మంది తల్లులకు 10 గ్రాముల వెండి నాణెం అందిస్తామని అన్నారు. మాట్ల తిరుపతి రచన నేపథ్య గానంతో అమ్మ జోల పాటను రూపొందించామని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు మురళీధర్ రావు, జెవి రాజు, వంగ శ్రీనివాస్ గౌడ్, గౌస్ పాషా, చెలకపల్లి శ్రీనివాస్, పర్లపల్లి రవి, గంద్ర దామోదర్ రావు, పీచర శ్రీనివాస్, పిల్లి రమేష్, ఇనుముల సత్యం, వడ్డెపల్లి శంకర్, మోహిద్ సన్నీ, అదర్ సండే సమ్మారావు, దాసరి శ్రీనివాస్, జడ్సన్, వడ్డెపల్లి క్రాంతి, గోవర్ధన్, కోడ రామక్రిష్ణ తదితరులున్నారు.

# కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుతో పాలకుర్తిలో సంబురాలు

పాలకుర్తి, ప్రభాతవార్త.

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో పాలకుర్తి మండలం బసంతనగర్‌లో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిడి నగర్ సర్పంచ్ సూర సమ్మయ్య, మండల కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ముక్కెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో టోల్‌గేట్ నుంచి బసంతనగర్ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, సంబురాలు జరుపుకున్నారు. బసంతనగర్ బస్టాండ్ వద్ద సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, శ్రీధర్‌బాబు చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి, స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా సూర సమ్మయ్య మాట్లాడుతూ శ్రీధర్ బాబు నాయకత్వంలో కర్ణాటకలో విజయం సాధించడం శుభ పరిణామమని అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సారథ్యంలో తెలంగాణలో కూడా విజయం సాధిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కర్ణాటక ప్రజలకు మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన మండల కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ముక్కెర శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో జరుగనున్న ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఇదే స్ఫూర్తితో పని చేసి విజయం సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశోరాం సిమెంట్ కర్మాగారం కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రధాన కార ్యదర్శి కాల్వ అంజయ్య యాదవ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తలారి శంకర్, పాత రవీందర్, చిలగాని రాజేశం, బూతగడ్డల రమేష్, బదావత్ శంకర్ నాయక్, మేకల గంగమ్మ, మేకల అనిల్, రడపాక మల్లేష్‌తోపాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు




## కర్నాటకలో కాంగ్రెస్ విజయంతో మంథని సంబరాలు

మంథని - ప్రభాతవార్త

కర్నాటక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించటం పట్ల మంథని పట్టణంలో శనివారం కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కర్నాటక రాష్ట్ర ఇంఛార్జీగా మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఇంఛార్జీగా ఉండటంతో పాటు రాష్ట్రంలో కాం గ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించటం పట్ల మంథని కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్ ఆద్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కల్వచర్లలో ఘనంగా హనుమాన్ శోభయాత్ర

రామగిరి - ప్రభాతవార్త

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని గోకుల్ నగర్‌లో శుక్రవారం హనుమాన్‌దీక్షా పరుల ఆధ్వర్యంలో ఘనంగా శోభయాత్రను నిర్వహించారు. సర్పంచ్ గంట పద్మవెంకటరమణారెడ్డి ప్రారంభించిన ఈ శోభయాత్ర గోకుల్ నగర్‌నుండి యాదవ సంఘం భవనం నుండి సాగరాచార్యుల ఆధ్వర్యంలో పురవీదులగుండా యాత్ర ఊరుగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు హనూన్ చాలీసా పారాయణం చేశారు. ర్యాలీ సందర్భంగా దారి పొడవునా భజనలు, డిజె చప్పుళ్ల జైశ్రీరాం నినాదాలతో మారు మ్రోగింది. కాషాయపు జెండాలతో భక్తులు ఊరేగింపు నిర్వహించటంతో గ్రామం అంతా కా షాయమయంగా మారింది. ఈ కార్యక్రమంలో మేకల తిరుపతి, కొయ్యడ ఎల్లయ్య, మొరుగు శ్రీకాంత్, అసవేన రాజేశ్, శీలం రాకేశ్, మేకల గణేష్, శీలం పర్శయ్యతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్ట్

చందుర్తి, ప్రభాతవార్త :

పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు చందుర్తి ఎస్ఐ రమేష్ తెలిపారు. విధుల్లో భాగంగా బ్లూకోల్ట్ విధులకు హాజరవటానికి నర్సింగాపూర్ వెళ్లిన పోలీసు సిబ్బందిని అడ్డుకొని దుర్భాషలాడి, పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న కొమ్మనపల్లి మహేష్ అలియాస్ మధు నర్సింగాపూర్ వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించి, విధులకు ఆటంకపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్టేషన్ పరిధిలో ఉన్న పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్ కలిగిన వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంటుందని, ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించినట్లు ప్రవర్తించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## కళాకారుని కుటుంబాన్నిపరామర్శించిన కొండూరి

తంగళపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ సాంస్కృతిక కళాకారుడు గుగ్గిళ్ళ పర్శరాములు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట ఎంపీటీసీ ఆంజనేయులుగౌడ్, యూత్ లీడర్ రాజేశ్వరరావు, ప్రణయ్‌రావు, అమర్‌రావ్, అబూబాకర్ ఉన్నారు.

# సర్పంచ్ కుమార్తై వివాహానికి పలువురు హాజరు



ఓదెల,ప్రభాతవార్త : ఓదెల మండలం కొమిరె గ్రామ సర్పంచ్ మూల ఉమామహేశ్వరి - ప్రేమ్ సాగర్‌రెడ్డి కుమార్తై వివాహము హనుమకొండ జిల్లా మడికొండ ఆర్ఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజరెడ్డి - వినీత్‌రెడ్డిల నూతన వివాహ జంటను ఆశీర్వదించిన వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ఎంఎ భారీ,పెద్దపల్లి జోనల్ రిటైర్డ్ డిసిపి టి సుదర్శన్,పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యేలు బిరుదు రాజమల్లు, విజయరమణారావు,ఓదెల మాజీ జెడ్పిటిసి రెడ్డి స్వరూప- శ్రీనివాస్ గౌడ్,సుల్తానాబాద్ జెడ్పిటిసి మినుపాల స్వరూప- ప్రకాశరావు, కాల్వశ్రీరాంపూర్ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గొపగాని సారయ్య గౌడ్, కాల్వశ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్యగౌడ్,సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్,పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.రవీందర్,ఓదెల మండలం సర్పంచుల ఫక్షరం అధ్యక్షులు ఆళ్ల రాజిరెడ్డి,ఒజ్జ శ్రీనివాస్,పిట్టల రవికుమార్,బోడకుంట చిన్న స్వామిలతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీ సీలు, పలువురు నాయకులు, అధికారులు, ప్రజాప్రతి నిధులు హాజరైనారు.

# మంగపేటలో లారీ ఢీకొని ద్విచక్రదారుడు మృతి



కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త : లారీ ఢీకొని ద్విచక్రదారుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మంగపేట గ్రామంలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన బండి సతీష్‌గౌడ్ 26 మంగపేటలో హార్వెస్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ద్విచక్ర వాహనం బండి సతీష్‌గౌడ్ పొలము నుండి మంగపేటలోని తన ఇంటికి ద్విచక్ర వాహనం ద్వారా పోతుండగా పెద్దపల్లి నుంచి మంగపేటకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రమునకు వచ్చే లారీ మంగపేట వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ప్రమాదవశాత్తు రహదారిపై లారీ ద్విచక్ర వాహనమును ఢీ కొట్టింది.దీంతో ద్విచక్ర వాహనం పైన బండి సతీష్‌గౌడ్ తలపగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయంపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య మౌనికతో పాటు ఇద్దరు కూతుళ్ల హాన్సిక,సాత్వికలు ఉన్నారు. చిన్న వయసులోనే లారీ ఢీకొని సతీష్‌గౌడ్ మృతి చెందడంతో మృతుని భార్య పిల్లలతో పాటు కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు పలువురు హృదయాలను కలిసి వేసింది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండలం మూడపల్లి గ్రామ శివారులో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని జోగాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ రాజ్ మహమ్మద్(50) మృతి చెందాడు. మూడపల్లి చర్చి వద్ద రోడ్డుపైన ఆయిల్ ట్యాంకర్ వాహనం నిలపడంతో జోగాపూర్ నుండి వేములవాడకు వెళ్తున్న రాజ్ మహమ్మద్ లారీని గమనించకపోవడంతో లారీని ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చిలుక అంజిబాబు సంఘటన స్థలానికి చేరుకొని 108 కి సమాచారం ఇచ్చినప్పటికీ అరగంట వరకు రాకపోవడంతో రాజ్ మహమ్మద్ ప్రాణాలు విడిచాడు. ఆయిల్ లారీ నిర్లక్ష్యంతోనే రాజ్ మహమ్మద్ మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య కుకురాబీ, ఇద్దరు కుమారులు ఉన్నారు. శవాన్ని సిరిసిల్ల ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పిటిసి



ముత్తారం, ప్రభాతవార్త. ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన నాంసాని రమేష్ పుష్పలత దంపతుల కుమారుడు సునీల్ కుమార్ కావ్య శ్రీ వివాహ వేడుకల్లో మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ శనివారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు బక్కతట్ల కుమార్, లక్కం ప్రభాకర్, చెలుకల జితేందర్ తదితరులున్నారు.

# నవగ్రహ ప్రతిష్టాపన కరపత్రాల ఆవిష్కరణ



ముత్తారం, ప్రభాతవార్త. ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో గల శ్రీ కోదండ రామాలయంలో ఈ నెల 16, 17 తేదీల్లో ప్రతిష్టా పనాచార్యులు కె.శ్రీనివాసా చార్యులు ఆధ్వర్యంలో నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి సంబంధించిన కరపత్రాలను పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపిపి, రైతు బంధు మండల సమితి అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాదాసి రమేష్, దామరకొండ బుచ్చయ్య, వీరగోని సారయ్య, కనవేన రవి, బర్ల కొమురయ్య, కాసిపేట మధునయ్య, చంద్రమౌళి, పంజాల నరేష్, చిలువేరి సది, కిలిశెట్టి సదానందం, దొంతరవేన రాజయ్య, అగ్గిమల్ల కొమురయ్య, కొమ్మనవేన విజయ్‌కుమార్ తదితరులున్నారు.

## కర్ణాటకలో ఘన విజయంపై ఎలిగేడులో సంబరాలు



ఎలిగేడు,ప్రభాతవార్త : కర్ణాటక ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా గెలిచి అధికారంలోకి రావడంతో శనివారం ఎలిగేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించి టపాసులు పేల్చి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల సంతోష్ రావులు మాట్లాడుతూ ధర్మానికి అధర్మానికి జరిగిన కర్ణాటక ఎన్నికల్లో కన్నడీలు ధర్మం వైపు నిలబడ్డారని అన్నారు. బిజెపి పాలనలో జరిగిన అవినీతి అక్రమాలపై ప్రజలు విసిగి చెందిన కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఇదే తీర్పు తెలంగాణలో కూడా ఎనురావృత్తం అవుతుందా అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కే.వెంకటేశ్వరరావు,సింగిరెడ్డి ఎల్లమ్మ,రాజేశ్వర్‌రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ నరహరి సుధాకర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ తిరుపతిగౌడ్,అమ్ముల శ్రీనివాస్,జానీ సంపత్, అమ్ముల ఓదెలు,పెద్ది కుమారులతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొలనూరులో టపాకాయలు కాల్చి కాంగ్రెస్ పార్టీ సంబరాలు



ఓదెలు,ప్రభాతవార్త : ఓదెల మండలంలోని కొలనరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరి రవి ఆధ్వర్యంలో టపాకాయలు పేల్చి సంబరాలు చేసినారు. ఈ సందర్భంగా బైరి రవి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలు జరగగా కర్ణాటక రాష్ట్రంలో శనివారం ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీకి మంచి మెజార్టీ రావడంతో ఆ రాష్ట్రంలో పనిచేసిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులకు రాష్ట్ర నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెడిసిసి చైర్మన్ కొండూరి రవీందర్‌రావు,సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఎలిగేడు,ప్రభాతవార్త : ఎలిగేడు మండలం ఎంపీపీ స్రవంతి మోహన్‌రావులను,కెడిసిసి డైరెక్టర్ మోహన్‌రావు కుటుంబ సభ్యులని ఎంపీపీ తల్లి,కూతురు మరణించడంతో పరామర్శించిన కెడిసిసి చైర్మన్ కొండూరి రవీందర్‌రావు,కెడిసిసిసి సీఈవో సత్యనారాయణరావు,సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# రోడ్డుపై రైతుల బైఠాయింపు

### - తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని నిరసన

**ముత్తారం, ప్రభాతవార్త.**
ముత్తారం మండలం ఖమ్మంపల్లి ఐకెపి సెంటర్‌లో రైతులను తరుగు పేరుతో మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ గ్రామంలోని భూలక్ష్మి వద్ద ప్రధాన రహదారిపై రైతులు శనివారం బైఠాయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఐకెపి సెంటర్ నిర్వహకులు 40కిలోల ధాన్యానికి బదులు 43 కిలోలు తూకం వేస్తున్నారని రైతులు ఆరోపించారు. సంచితోపాటు 40 కిలోల 650 గ్రాముల ధాన్యాన్ని తూకం వేయాల్సి ఉండగా, మరో రెండు నుంచి మూడు కిలోల ధాన్యాన్ని అదనంగా కాంటా పెడుతూ రైతులను దగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి సెంటర్ నిర్వహకులు, మిల్లర్లు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఆరుగాలం కష్టించి, పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోగా, ఇటు వర్షాలతో తీవ్రంగా నష్టపోయామని, దీనిపై సంబంధిత అధికారులు స్పందించి తరుగు పేరుతో దోపిడీ చేయకుండా



సంచితోపాటు 41 కిలో తూకం వేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రోడ్డుపై ధాన్యాన్ని పోసి, పెట్రోల్‌తో నిప్పంటించి నిరసన తెలిపారు. రెండు గంటల పాటు నిరసన తెలపడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కార్యక్రమంలో రైతులు అల్లం శంకర్, అల్లంకుమారస్వామి, బగ్గని మొగిలి, చింతం శేఖర్, రాఘవచారి, చింతం శ్రీనివాస్, మాయ రాములు, పన్నాల సది, అల్లం వెంకన్న, మోసం ఓదెలు, అల్లం సత్యనారాయణ, మోసం సత్తయ్యతోపాటు వంద మంది రైతులున్నారు.

# కార్యకర్తలకు అండగా కాంగ్రేస్



### రూ.2లక్షల భీమా చెక్కును అందజేసిన డాక్టర్ కవ్వంపల్లి

**మానకొండూర్, ప్రభాతవార్త :**
కార్యకర్తలకు కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుందని బాధిత కుటుంబ సభ్యులకు జిల్లా కంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్య నారాయణ భరోసా కల్పించారు. శనివారం మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన మునిగల్ల రాజయ్య(రాజు) అనే కాంగ్రేస్ కార్యకర్త ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. మృతుడు రాజయ్య(రాజు)కు కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో మంజూరైన రూ. 2లక్షల భీమా చెక్కును మృతిని భార్య జ్యోతికి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, రాష్ట్ర నాయకుడు చలిగంటి సంపత్, మండల నాయకులు గసిగంటి సంపత్, మర్రి ఓదెలు, దేవయ్య, తిరుపతి, జేరిపోతుల సతీష్, ననుమాల బాబురావు, ఎండి. సత్తార్, గుజ్జ ప్రభాకర్, గంప చంద్రమౌళి, పినమల కొంమురయ్య, ఆశయ్య, భూమయ్య, బత్తిని పరుశరాములు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**-మానకొండూర్‌లో కాంగ్రేస్ సంబరాలు**

కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ గెలుపొందడం పట్ల శనివారం మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, తాళ్లపల్లి సంపత్‌గౌడ్, గసిగంటి సంపత్, మండల నాయకులు పాల్గొన్నారు.

# కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు పట్ల సంబరాలు

**చందుర్తి, ప్రభాతవార్త :**
కర్ణాటక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని సాధించడం పట్ల రుద్రంగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శని వారం రాత్రి టపాసులు పేల్చి సంబ రాలు జరిపారు. ఈ సందర్భంగా డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికల తీర్పే రానున్న ఎన్నికల్లో తెలంగాణలో పునరావృతమవుతుందని అన్నారు. స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, తర్రె మనోహర్, తర్రె లింగం, మాడిశెట్టి అభిలాష్, శ్రీనివాస్, సామ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ, సంబురాలు



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**
కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నాయకులు, కార్యకర్తలు నృత్యాలు చేస్తూ, బాణ సంచా కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. రాజీవ్ రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు, బలహీన వరేఆ్గల పార్టీ కాంగ్రెస్ అని, రానున్న అన్ని రాష్ట్రాల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కర్ణాటక ఎన్నికలలో మాదిరిగానే అత్యధిక స్థానాలను సాధిస్తుందని అన్నారు. మతతత్వ పార్టీలను ప్రజలు నమ్మరని, అన్ని వర్గాలను కోరుకున ఏ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మ హేందర్, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, పన్నాల రాములు, ముస్త్యాల రవీందర్, కుమార్, కిషోర్, మేకల పోశాలు, రఫీక్, రాజయ్య, అమిరిశెట్టి తిరుపతి, తదితరులున్నారు.

## చికెన్ సెంటర్లను పరిశుభ్రంగా ఉంచుకోకుంటే సీజ్



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని చికెన్ సెంటర్ల నిర్వహకులు తమ చికెన్ సెంటర్లను పరిశుభ్రంగా ఉంచుకోకుంటే, దుర్గంధం వెదజల్లేటట్లు ఉంచితే దుకాణాలు సీజ్ చేస్తామని మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్ హెచ్చరించారు. స్థానిక పుసాల రోడ్డులో గల చికెన్ సెంటర్ వలన తీవ్రమైన దుర్వాసన వస్తూ ప్రజలు అనారోగ్యాల భారీన పడుతున్నారని వచ్చిన ఫిర్యాదుపై గురువారం పాషా చికెన్ సెంటర్ పూసాల రోడ్డులో తనిఖీ చేసి, షాపు యాజమానికి దుర్వాసన రాకుండా వ్యర్థ పదార్లాఉ నిలువ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాల ప్రకారం చికెన్ సెంటర్‌ను నడిపించకపోతే మున్సిపల్ అధికారులు తీసుకునే చర్యలకు బాధ్యత వహిస్తానని రాతపూర్వకంగా వ్రాసి ఇచ్చాడని కమీషనర్ తెలిపారు. అందులో భాగంగా నేడు షాపు రెనోవేషన్ పనులు పూర్తి చేస్తున్నారు. కొన్ని పత్రికలు చికెన్ సెంటర్ యాజమానితో మున్సిపల్ అధికారులు కుమ్మక్కయ్యారని చేస్తున్న అసత్యపు ఆరోపణలను కమీషనర్ ఖండించారు.

# వర్షానికి తడిసి మెలకెత్తిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

### - ఈనెల 15న జిల్లా కేంద్రంలో నిరసన కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత
### - జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ సురేందర్‌రెడ్డి

**మంథని - ప్రభాతవార్త**
ఆకాల వర్షంతో తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని ఏలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న జిల్లా కేంద్రంలో రైతులతో కలసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టి కలెక్టర్‌కు వినతిపత్రం అందించే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి కోరారు. గత కొన్ని రోజులుగా కురిసిన ఆకాల వర్షాలకు మంథని డివిజన్‌లోని రైతుల వరిధాన్యం పూర్తిగా తడిసిపోయిందని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం మొలకెత్తిపోయిందన్నారు. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయటంలో అదికారులు తాత్సారం చేస్తున్నారని దీనితో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. మిల్లర్లు కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి రైతుల ధాన్యాన్ని కాంటాలు పెట్టి కొనుగోలు చేయాలన్నారు. రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైన ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని ఏలాంటి షరతులు లేకుండా తక్షణమే



కొనుగోలు చేయాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మిల్లర్లు తరుగుపేరుతో దోపీడి చేస్తున్న ప్రభుత్వం యంత్రాంగం పట్టించుకోవటం లేదన్నారు. ఇంకా మొక్కజొన్న పంటను ఎందుకు కొనుగోలు చేయటం లేదని అన్నారు. ఇప్పటికైన వెంటనే ప్రభుత్వం రైతులను అన్నివిధాలుగా ఆదుకొని వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ మంత్రి శ్రీధర్‌బాబు, తెలంగాణ కాంగ్రెస్‌కిసాన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సూచనల మేరకు ఈనెల 15న జిల్లాకేంద్రంలోని పెద్దపల్లిలో జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులతో కలసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించటం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని జిల్లా రైతుల అందరు విజయంతం చేయాలని ఆయన కోరారు.

# పోలీస్‌స్టేషన్ ముందు ఆత్మహత్యయత్నం

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ముందు గుమ్లాపూర్ గ్రామానికి చెందిన గుజ్జుల జగన్ రెడ్డి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. పోలీసులు పలువురు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ రూరల్ మండలంలోని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన తొంటి పోచాలుఅనే వ్యక్తి గుమ్లాపూర్ గ్రామంలో భూమిలోకి అక్రమంగా ప్రవేశించి సర్వేను అడ్డుకుని ఇష్టం వచ్చినట్లు బుతూలు తిడుతూ భయాభ్రాంతులకు గురి చేశారన్న ఫిర్యాదుపై విచారణ కోసం గుమ్లాపూర్‌గ్రామానికి చెందిన గుజ్జుల జగన్‌రెడ్డి అతని కుమారుడు గుజ్జుల మహేందర్ రెడ్డిలను పోలీస్‌స్టేషన్‌కు విచారణ కోసం పిలిచారు. ఇద్దరు మద్యాహ్నం 3 గంటల సమయంలో విచారణకు వచ్చిన ఇరువర్గాలతో మాట్లాడిన తర్వాత పోలీసులు భూమి సమస్యలు ఇంతకుముందు మీ ఒప్పంద ప్రకారం గాని, కోర్టులో గాని పరిష్కరించుకోవాలని చెప్పారు. ఈ నేపథ్యంలో గుజ్జుల జగన్ రెడ్డి అతని కుమారుడు గుజ్జుల మహేందర్ రెడ్డి పోలీస్‌స్టేషన్ నుంచి బయటకు వెళ్లి స్టేషన్ ముందు బాగంలోతన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి జగన్‌రెడ్డి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఆ సమయంలో ఆయన



కొడుకు మహేందర్ రెడ్డి అక్కడే ఉండి మందు తాగవద్దని వాదించకుండా ఉండి తాగుతూంటే చూస్తూ ఉన్నాడు. గమనించిన పోలీస్ సిబ్బంది ఆత్మహత్యయత్నానికి పాల్పడిన జగన్‌రెడ్డిని చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# -భయపెట్టే చర్యలతో మాంటిసోరిలో కుంటు పడుతున్న విద్యా

**రాజాపేట ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కేవలం డబ్బుల కోసమే, వ్యాపార రీత్యా కొనసాగిస్తున్నానని పాఠశాల యాజమాన్యం బహిరంగంగా చెప్పిన మాటలు ఎస్ఎస్సి పరీక్షా ఫలితాలతో స్పష్టమైపోయింది. అవకాశం ఉన్నచోట విద్యార్థులను అడ్డుపెట్టుకొని ఫేక్ పేరెంట్స్ కమిటీ ద్వారా తల్లిదండ్రులను కేవలం డబ్బులు ఇచ్చే చెట్లుగా పరిగణీస్తున్నారు. మనుషులకు ఇచ్చే గౌరవం కూడా ఇవ్వకుండా కొందరిని బెదిరింపులకు గురి చేస్తూ పాఠశాల యాజమాన్యం తమ ధనార్జన సంవత్సరకాలం నుండి కొనసాగిస్తూ దండుకుంటూనే ఉన్నారు. ఎస్ఎస్‌సి పరీక్షా ఫలితాలు వెలువడిన తర్వాత పేరెంట్స్ ఒక్కసారిగా ఖంగు తిన్నారు. వేలకొద్ది డబ్బులు పోసి తమ విద్యార్థుల భవిష్యత్తుకు ముండ్ల బాటుల వేసామని ఆలోచనలో ఆగ్రహం చెందుతున్నారు. బట్టి పట్టి పరీక్షలు హాజరుకావాలని ఉపాధ్యాయులే చెప్పడం యాజమాన్యం డొల్లతనాన్ని బయటపెట్టింది. డబ్బుల వసూళ్ళలో విద్యార్థులతో అబద్ధాలు ఆడించి అవసరమనుకుంటే కోపగించి తమ పనిని తాము యాజమాన్యం చేసుకుంటూ పోతుంది. హాల్ టికెట్లు ఇచ్చే సమయంలో కూడా తాము చెప్పినంతగా డబ్బులు ఇవ్వకపోతే హాల్ టికెట్లు ఇవ్వమని పిల్లలకు చెప్పడంతో పరీక్షాల సమయంలో పూర్తిగా అయోమయానికి గురై విద్యార్థులు ఒకంత మానసిక ఒత్తిడికి లోనయ్యారు. దీంతో కొందరు ఫెయిల్ కాగా ఉత్తమ ఫలితాలు సాధించాల్సిన కొందరి విద్యార్థులు తక్కువ ర్యాంకులతో సరిపెట్టుకున్నారు. అంతా నా ఇష్టం, నేను చెప్పిందే వేదం, మీ ఇష్టం ఉంటే ఉండండి లేకపోతే లేదు అనే పదాలను వాడుతూ అదేమిటని ప్రశ్నించే వారిని నేరుగా యాజమాన్యం బెదిరించడం, వారికి జిల్లా విద్యాధికారి జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల నాయకులు మద్దతివ్వడం తమకు బాధాకరంగా ఉందని పేరెంట్స్ విలేకరులకు తెలియజేశారు. నూతన విద్యా సంవత్సరం 2023-24 ప్రారంభం కాకముందే పాఠశాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గత ఏడాది ఫిర్యాదులను పరిగణలోకి తీసుకోవాలని పేరెంట్స్ జిల్లా విద్యాశాఖ అధికారిని, కలెక్టర్‌ను కోరుతున్నారు. గత ఏడాది పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేస్తే యాజమాన్యం తప్పులు బయటపడతాయని ఉద్దేశంతో ఫేక్ కమిటీని అడ్డుపెట్టుకొని విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు.

## కర్ణాటకలో బిజెపికి పట్టిన గతే తెలంగాణలో బిఆర్ఎస్‌కు పడుతుంది

**వేములపల్లి, మే 13 ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటక రాష్ట్రంలో అధికార బిజెపికి పట్టిన గతే తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి పడుతుందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొల్లాల అమృతరెడ్డి, మిర్యాలగూడ మున్సిపల్ 24వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మొల్లాల కరుణ జోస్యం చెప్పారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం



సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ అధికార మదంతో ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంఎల్‌ఎను సంతలో పశువుల్లా కొనుగోలుచేసి పార్టీ పిరాయింపులను ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పతనం కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందడంతో తేటతెల్లం అయిందన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్నట్లు కల్లబొల్లి మాటలతో కాలం గడుపుతున్న అధికార పార్టీల నాయకులకు కర్ణాటక ఫలితాలు కంటికి కునుకు లేకుండా చేయడం ఖాయమన్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు చారిత్రాత్మక అవసరమని ఈవిజయం దేశంలోని ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు రెట్టింపు ఉత్సాహాన్నిస్తుందన్నారు. ఆరునెలల్లో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిఆర్ఎస్ ప్రజాగ్రహానికి గురై కర్ణాటకలో బిజెపి చూసిన పరాజం పొందడం ఖాయమన్నారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపడం ఎంత కష్టమో గాంధీ కుటుంబాన్ని అవహేళన చేసి ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబెట్టాలనుకోవడం అంతే మూర్ఖత్వం అని హితవు పలికారు.

## కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ విజయంపట్ల సంబురాలు

**మాడ్గులపల్లి, మే 13 ప్రభాతవార్త**



కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిజెపిని చిత్తుచేసి కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం పట్ల శనివారం జడ్పిటిసి పుల్లెంల సైదులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో బాణసంచా కాల్చి సంబురాలు చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈసందర్భంగా జడ్పిటిసి పుల్లెంల సైదులు మాట్లాడుతూ అధికార మదంతో ప్రతిపక్ష పార్టీల గొంతును నొక్కి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసిన బిజెపిని కర్ణాటక ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పడం జరిగిందన్నారు. నీళ్లు నిధులు నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కెసిఆర్ సర్కారు హామీలను తుంగలో తొకి ౭ నిరుద్యోగులకు కాంట్రాక్టు ఉద్యోగాలకు కంటిమీద కునుకులేకుండా చేస్తుందన్నారు. తెలంగాణలో త్వరలో జరిగే ఎన్నికల్లో కెసిఆర్‌కు కర్రుకాల్చి వాత పెట్టేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారన్నారు. కర్ణాటకలో బిజెపికి పట్టిన గతే తెలంగాణలో బిఆర్ఎస్‌కు పడుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి, నాయకులు చింతకుంట్ల వెంకటరెడ్డి, బట్టు మాధవరెడ్డి, ఎరుకల వెంకన్న, మల్లేపల్లి వెంకటరెడ్డి, కోడూరు వెంకటయ్య, కొండయ్య, అశోక్, నాగిరెడ్డి, అయ్యప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మే 18 ఎడ్‌సెట్ పరీక్ష

**నార్కట్‌పల్లి, మే 13 ప్రభాతవార్త**

తెలంగాణ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష ఈ నెల 18న నిర్వహించనున్నట్లు ఎడ్‌సెట్ చైర్మన్ ఆచార్య గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు మొత్తం 31725 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం గం.9 నుండి 11 వరకు, మధ్యాహ్నం 12.30 నుండి 2.30 వరకు, సాయంత్రం 4 నుండి 6 వరకు మొత్తం 3 సెషన్లలో పరీక్ష నిర్వహించనుండగా, రాష్ట్ర వ్యాప్తంగా 49 సెంటర్లలో, ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు, విజయవాడ నగరాల్లో పరీక్షను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 90 నిమిషాలు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, హాల్‌టిక్కెట్లు వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన తెలిపారు.

# నేడు హనుమాన్ జయంతి ఉత్సవాలు

**నార్కట్‌పల్లి, మే 13 ప్రభాతవార్త**

శ్రీరాముని పరమ భక్తుడు సంకటహరుడు మారుతి నందన శ్రీ శ్రీశ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను నేడు మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు గుండెపూడి జానకిరామశర్మ , మరియు ఆంజనేయ భక్తుల కమిటి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి పూజా కార్యక్రమాలలో పాల్గొని ఆయన కపకు పాత్రులు కావాలని కోరారు.

# పురుగులమందు తాగి వ్యక్తి బలవన్మరణం

**నార్కట్‌పల్లి, మే 13 ప్రభాతవార్త**



ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి బలవన్మరణం చెందిన సంఘటన శనివారం మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం గుర్రంపోడు గ్రామానికి చెందిన కొమ్ము సహదేవ్ (33) గత కొంత కాలంగా మండల కేంద్రంలోని రిలయన్స్ స్మార్ట్ కేంద్రంలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడడంతో మనస్థాపానికి గురై శుక్రవారం రాత్రి చెర్వుగట్టు ఆర్చి వద్ద పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా స్థానిక కామినేని హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, 4 సంవత్సరాల కుమారుడు, 1.5 సంవత్సరాల కుమార్తె ఉన్నారు. మృతుని సోదరుడు సుధాకర్ ఫిర్యాదు మేరకు కేఉ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై సైదాబాబు తెలిపారు.

# కర్ణాటకలో కాంగ్రెస్ విజయకేతనం

## మిన్నంటిన పార్టీ శ్రేణుల సంబరాలు

**నార్కట్‌పల్లి, మే 13 ప్రభాతవార్త**



కర్ణాటక ఎన్నికలలో ఘన విజయం సాధించి పూర్తి మెజార్టీతో ప్రజల మన్ననలను పొంది రానున్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ ఘనవిజయానికి నాందిగా ఈ ఎన్నికల విజయం పార్టీ శ్రేణులకు ఎంతో ఉత్సాహం కలిగిస్తుందని జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు నార్కట్‌పల్లి ఎంపిటిసి-3 పాశం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కర్ణాటక ఎన్నికలలో విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలో నాయకులు కార్యకర్తలతో విజయోత్సవాలు జరుపుకుని మాట్లాడారు. కార్యక్రమంలో మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, సమ్మద్, ఐతరాజు వెంకన్న, చంటి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్ ముందు ఆత్మహత్యయత్నం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ముందు గుమ్లాపూర్ గ్రామానికి చెందిన గుజ్జుల జగన్ రెడ్డి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. పోలీసులు పలువురు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ రూరల్ మండలంలోని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన తొంటి పోచాలుఅనే వ్యక్తి గుమ్లాపూర్ గ్రామంలో భూమిలోకి అక్రమంగా ప్రవేశించి సర్వేను అడ్డుకుని ఇష్టం వచ్చినట్లు బుతూలు తిడుతూ భయాభ్రాంతులకు గురి చేశారన్న ఫిర్యాదుపై విచారణ కోసం గుమ్లాపూర్‌గ్రామానికి చెందిన గుజ్జుల జగన్‌రెడ్డి అతని కుమారుడు గుజ్జుల మహేందర్ రెడ్డిలను పోలీస్‌స్టేషన్‌కు విచారణ కోసం పిలిచారు. ఇద్దరు మద్యాహ్నం 3 గంటల సమయంలో విచారణకు వచ్చిన ఇరువర్గాలతో మాట్లాడిన తర్వాత పోలీసులు భూమి సమస్యలు ఇంతకుముందు మీ ఒప్పంద ప్రకారం గాని, కోర్టులో గాని పరిష్కరించుకోవాలని చెప్పారు. ఈ నేపథ్యంలో గుజ్జుల జగన్ రెడ్డి అతని కుమారుడు గుజ్జుల మహేందర్ రెడ్డి పోలీస్‌స్టేషన్ నుంచి బయటకు వెళ్లి స్టేషన్ ముందు బాగంలోతన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి జగన్‌రెడ్డి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఆ సమయంలో ఆయన కొడుకు మహేందర్ రెడ్డి అక్కడే ఉండి మందు తాగవద్దని వాదించకుండా ఉండి తాగుతూంటే చూస్తూ ఉన్నాడు. గమనించిన పోలీస్ సిబ్బంది ఆత్మహత్యయత్నానికి పాల్పడిన జగన్‌రెడ్డిని చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# రేపు కేంద్రంలో, తెలంగాణలో కర్ణాటక ఫలితాలే వస్తాయి

### - టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, తెలంగాణలో కర్ణాటక ఫలితాలే వస్తాయని మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం పట్ల పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు అవినీతి పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీని రానున్న రోజుల్లో దేశ, రాష్ట్ర ప్రజలు ఆదరిస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి కట్టుగా శ్రమించి, తెలంగాణలో, కేంద్రంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు భూషణవేన సురేష్ గౌడ్, నూగిళ్ల మల్లయ్య, గోపగాని సారయ్య గౌడ్, కడర్ల శ్రీనివాస్, నెత్తెట్ల కుమార్, తూముల సుభాష్, తాండూరి శ్రీమాన్, సయ్యుద్ మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మోటం రవి, తుల మనోహర్ రావు, ఆరె సంతోష్, బండారు సునీల్ గౌడ్, సర్వర్ పాషా, కట్కూరి సుధాకర్ రెడ్డి, కారెంగుల రమేష్, కొమ్మ శ్రీనివాస్, దొడ్డుపల్లి జగదీష్, ఎండి.రహూఫ్, గంగుల వెంకటేష్, కొమ్మ అభిలాష్, వేముల రాజు, గన్నమనేని తిరుపతి రావు, నాంసాని శ్రీనివాస్, దొడ్డపల్లి తిరుపతి, కోల అనిల్, అర్కుటి సంతోష్, ఎండి.ఖాజా, కుమారస్వామి, అమిరిశెట్టి సతీష్, చెవుల తిరుపతి తదితరులున్నారు.

## కర్ణాటక ఫలితాలే తెలంగాణలో పునరావృతం

అడవిదేవులపల్లి మే 13 ప్రభాతవార్త



కర్ణాటక ఫలితాలే రానున్న ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో పునరావృతం కానున్నాయని మండల యువజన కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు గోపగాని హనుమంతు అన్నారు. కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో శనివారం వారి నేతృత్వంలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు మండలకేంద్రంలో కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బాణసంచా కాలి చ్సీట్లు పంచి ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. అనంతర ం గ్రామంలో బైక్ ర్యాలీగా బయలుదేరి విజయోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాహుల్ జోడోయాత్ర ప్రభావంతో కర్ణాటకలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రానున్న ఎని ్నకలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి రామ్మూర్తి, శీలం వీరాంజనేయులు, అన్నెబోయిన మల్లికా ర్జున్, బోయిన సైదయ్య, గందె శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ విజయంతో సంబరాలు

మఠంపల్లి వే ం 13 ప్రభాతవార్త



కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ మెజార్టీ స్థానాలు గెలుపొంది పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ శ్రేణులు మండలవ్యాప ్తంగా సంబరాలు జరుపుకునా ్నరు. బాణసంచా పేల్చి అనందం వ్యక్తం చేశారు. మండలకేం ద్రంలో ఆ పార్టీనా యకులు ప్రధాన రహదారిపై బాణసంచా పేల్చి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం పలువురు మా ట్లాడుతూ కర్ణాటకలో మాదిరిగానే తెలంగాణలో కూడా కా ంగ్రెస్‌పార్టీ మెజార్టీ స్థానాల్లో గెలుపొంది అధికారంలోకిరావడం ఖాయమని, ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలంగాణలో కూడా భారీ మెజార్టీతో పార్టీని గెలిపిం చాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి లు, పెద్ద సంఖ్యలో

# ఎమ్మెల్యే పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఆత్మహత్యకు యత్నించిన అంతర్గాం మండలం ముర్మూర్ గ్రామానికి చెందిన చెరుకుతోట శ్రీనివాస్‌ను శనివారం గోదావరిఖని మమతా ఆసుపత్రిలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, నాయకులు పర్లపల్లి రవి, జెవి రాజు, ఇనుముల సత్యం తదితరులున్నారు.

# రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం

### - వైఎస్సార్ టిపి ఇన్‌ఛార్జి జిమ్మిబాబు

పాలకుర్తి, ప్రభాతవార్త.

అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేంత వరకు అండగా నిలుస్తామని వైఎస్సా ఆర్ టిపి రామగుండం ఇన్‌ఛార్జి జిమ్మిబాబు అన్నారు. ఆయన శనివారం తన పార్టీ శ్రేణులతో కలిసి పాలకుర్తి మండలం బసంతనగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులకు తీరని అన్యాయం జరుగుతుందని, మిల్లర్ల ఇష్టారాజ్యం కొనసాగుతుందని ఆరోపించారు. తరుగు పేరుతో రైతులను దళారులు మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంటాలు వేసిన 48గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని జిమ్మిబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గోనే సంచులను రైతులకు అందుబాటులో ఉంచాలని కోరారు. త్వరలోనే మండలంలో పార్టీ అధినేయిత్రి షర్మిల పర్యటించేందుకు వస్తారని తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి మండల అధ్యక్షులు బండ సతీష్ యాదవ్, ఇతర నాయకులు శ్యాంసన్, సతీష్, వెంకట్, దబ్బెట చరణ్ తదితరులున్నారు.

## రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా విజయం సాధిస్తాం

పాలకుర్తి, ప్రభాతవార్త.



కర్ణాటక ఎన్నికల ఫలితాల తరహాలో రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శ వేని శ్రీనివాస్ పేర్కొన్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఆయన ఒక ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో కూడా త్వరలో అధికారంలోకి వస్తుందని, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. మక్కాన్‌సింగ్ నాయకత్వంలో రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఈసారి ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు.

# కర్ణాటకలో కాంగ్రెస్ విజయం పట్ల సంబరాలు

హుజూర్‌నగర్‌టౌన్ మే 13 ప్రభాతవార్త

కర్ణాటక రాష్ట్రం అసెంబ్లీ ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఇందిరాసెంటర్‌లో కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా కాల్చి సీ ్వట్లు పంపిణీ చేసి సబరాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ కర్ణాటక ఫలితాలే తెలంగాణ రాష్ట్రంలో వస్తాయని వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ అధి ్కారంలోకి రావడం ఖాయ మన్నారు. అవినీతి, మత త త్వపార్టీలను అన్ని రాష్ట్రాలలో ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, మళ్లీ భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందన్నారు. కర్ణాటక ఫలితాలు తెలంగాణ కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయని ఇదే ఉత్సాహంతో వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, రాష్ట్ర ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, చక్కెర వీరారెడ్డి, బాచిమంచి గిరిబాబు, కోతి సంపత్‌రెడ్డి, జక్కుల మల్లయ్య, మల్లమ్మ, ఎస్‌కె.సైదా, కుక్కడపు మహేష్, వల్లపుదాసు కృష్ణ, చప్పిడి సావిత్రి, సులువ చంద్రశేఖర్, ఉద్దండు, బంటు సైదులు, శాసనాల నాగసైదులు, చింతకాయల రాము తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

**- స్వయం పాలనలో మారిన గ్రామాల రుపు రేఖలు**

**- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధే తెలంగాణ ప్రభుత్య ధ్యేయమనీ, సీఎం కేసీఆర్ తీసుకుంటున్న చర్యలతో గ్రామాల రుపు రేఖలు మారాయనీ రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో శనివారం మంత్రి గంగుల కమలాకర్ విస్తృతంగా పర్యటించారు. నియోజకవర్గంలోని కరీంనగర్ పట్టణంతో పాటు పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. తొలుత నగరంలోని 17వ డివిజన్‌లోని శ్రీరామ్‌నగర్ కాలనీలో పర్యటించిన మంత్రి సుమారు 50 లక్షలతో నిర్మించినున్న సీసీ రోడ్డు, డ్రైనీజీ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి, పనులను ప్రారంభించారు. పనులను త్వరగా చేపట్టి, త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేవారు. అనంతరం కొత్తపల్లి మండలంలో పర్యటించిన మంత్రి గంగుల కొత్తపల్లి మున్సిపల్ పరిధిలోరని వెలిచాల ఎక్స రోడ్డు వద్ద రూ.4 కోట్ల 40 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న రోడ్ డ్యామ్ పనులకు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. కరీంనగర్ వచ్చే ప్రతి ప్రధాన రహదారిలో సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే రేకుర్తి నుంచి యూనివర్సిటీ మీదుగా, మరోవైపు పద్మనగర్ నుండి ఒద్యారం వరకు సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేసుకుని ప్రారంభించుకున్నామన్నారు. బొమ్మకల్ నుండి ముగ్ధంపూర్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, ఇప్పుడు కొత్తపల్లి సహజ కాలేజీ నుండి వెలిచాల ఎక్స్ రోడ్డు వరకు 5.50లక్షలతో సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు చేపట్టి ఆగష్టు 15వ తేదీలోగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం కరీంనగర్ రూరల్ మండలం చామన్‌పల్లి చేరుకున్న మంత్రి గంగుల చామన్ పల్లి నుండి వెదురుగట్ట వెళ్ళే రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణ మిగులు పనులకు కొబ్బరికాయ కొట్టి, పనులను ప్రారంభించారు. గతంలోనే బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించినప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల పనులు నిలిచిపోయాయి. అయితే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టిని సారించిన మంత్రి గంగుల సమస్యను పరిష్కరించి, మిగులు పనులకు శంకుస్థాపన చేశారు. బ్రిడ్జి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని హామి ఇచ్చారు. మరోవైపు మంత్రి గంగుల చేతుల మీదుగా గత నెల రోజుల క్రితం శంకుస్థాపన కాబడ్డ చామన్‌పల్లి, ఇరుకుల్ల గ్రామానికి లింకురోడ్డు పనులు పూర్తై వాడుకలోకి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామానికి వచ్చిన మంత్రి గంగులకు మంగళ హారుతులతో ఘనస్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. చెరువుకట్టపై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తానని, సాయంత్రం వేళ ఆహ్లాదకరమైన వాతావరణంలో కట్టపై కూర్చునేందుకు వీలుగా సిమెంట్ బల్లలు ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పాలకులకు దరఖాస్తు ఇచ్చి దండం పెట్టినా పట్టించుకున్న పాపాన పోలేదని, స్వయం పాలనలో అడగకున్నా సీఎం కేసీఆర్ సహకారంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల అభివృద్ధే మా ధ్యేయమన్న మంత్రి గంగుల తెలంగాణ ప్రభుత్వం గ్రామాలు ఇంతగా అభివృద్ధి చెందుతాయని ఎప్పుడైనా ఊహించామా అన్నారు. ప్రతి గ్రామంలో అడుగకున్నా ఇంకా చాలు అనేలా రోడ్లు వేశామన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని, మన ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. గతంలో ఎండ కాలం వస్తే బీళ్లు పడ్డ చెరువులు కనిపించేవని, కానీ సిఎం కేసీఆర్ పాలనలో కాళేశ్వరం జలాలు తీసుకువచ్చి మండుటెండల్లో సైతం మత్తడి దూకిస్తున్నామన్నారు. దీంతో గ్రామాల్లో తాగు, సాగునీరు ఇబ్బందులు లేకుండా పోయాయన్నారు.

## కష్టంగా కాదు ఇష్టంగా సాధించాలి

**- రాష్ట్రంలో ప్రథమస్థానం సాధించిన చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయం విద్యార్థి మహేష్‌ని అభినందించిన కలెక్టర్**



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే కష్టపడే తత్వం మాత్రమే కాదు దానిపై ఇష్టంకూడా ఉన్నప్పుడే అనుకున్న ఫలితాలను సునాయాసంగా సాధించగలమని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జవహర్ నవోదయ విద్యాలయం చొప్పదండిలో చదివి 12వ తరగతి చదివి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన మహేష్, 10వ తరగతిలో పాఠశాల ప్రథమ ర్యాంకును సాధించిన శ్రీవర్ధన్‌లను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. దేనినైన సాధించాలనే లక్ష్యంతో ఉన్నవారు, దానిని ఏ విధంగా సాధించాలనే తపన ఉంటే అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతారని తెలిపారు. అందుకు నిదర్శనం జగిత్యాల జిల్లా పోరుమల్ల గ్రామానికి చెందిన చిటాల్య శ్రీవర్ధన్‌లని అన్నారు. నిరుపేద వ్యవసాయ కుటుంబాలకు చెందిన వీరు జవహర్ నవోదయలో సీటు సాధించి 12వ తరగతిలో బోయిని మహేష్ 500 మార్కులకుగాను 482 మార్కులు సాధించి 96.40శాతంతో రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలిచారని, అదేవిధంగా శ్రీవర్ధన్ 500లకు 485 మార్కులీతో పాఠశాలలో మొదటి ర్యాంకులను సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, టీచర్లను కలెక్టర్ అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు పి.మంగతాయారు మాట్లాడుతూ. విద్యార్థులు మొదటిర్యాంకులను సాధించడం మాకష్టానికి ప్రతిఫలమని సంతోసాన్ని వ్యక్తం చేశారు. జవహర్ నవోదయలో 11వ తరగతి నుండి ఖాళీలు ఎర్పడే స్థానాలకు పూర్వపు కరీంనగర్ జిల్లాకు చెందిన విద్యార్థులు ప్రవేశాలను నిర్వహిస్తున్నామని, ఆసక్తి ఉన్నవారు ఆన్లైన్ వెబ్ సైట్ ద్వారా ఈనెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని, వీరికి జూలై 22న మెంటల్ ఎబిలిటి, ఇంగ్లీష్, సైన్స్, సోషల్, సైన్స్ మరియు మ్యాథమెటిక్‌లపై ఆఫ్‌లైన్ ద్వారా పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పిజిటి హిస్టరీ, మ్యాథ్స్ టీచర్లు రాయుడు, శ్రీహరిబాబు, పిల్లల తల్లిదండ్రులు బోయిని భారతి, చిట్యాల లావణ్య, శ్రీనివాసల పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా రెండవ రోజు సుందరకాండ హనుమాత్ మహాయజ్ఞం



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** సుందరకాండ చాలా విశిష్టమైనదని, ఎంతో మహిమగలదని, దానిని పఠించినగాని, విన్నగాని, ప్రచారం చేసినగాని, పరీరక్షించడానికి ఎన్నో లాభాలు చెకూరడమే కాకుండా అష్టఐశ్వర్యాలను కల్పిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర ఎసి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో రెండో రోజు హనుమాత్ మహాయజ్ఞం కార్యక్రమాన్ని కలశారాధనతో వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రముఖ వేదపండితులు శ్రీమాన్ వేదాంతచార్యులు ప్రత్యేక్ష పర్యవేక్షణలో మహాఅద్భుతంగా శ్రీరాములవారి సేవను వేదోక్తంగా చేయడం చాలా గొప్ప అదృష్టంగా భావిస్తున్నామని, విశ్వశ్రేయస్సుకై శ్రీమద్రామయణం ప్రాంగణంలో రుత్వికులచే పఠించడం జరుగుతుందని, మూలవిరాట్టుకు విశేషంగా వివిధ ఫలాలతో, పుష్పాలతో, ఫలపంచామృతాలతో, సుగంధ ద్రవ్యాలతో మన్యుసూక్త పఠినంతో ఘనంగా అభిషేకం నిర్వహించడం జరిగిందని చెప్పారు. శనివారం స్వామివారికి ప్రీతిపాత్రమైన రోజు కావడంత విశేషంగా తమలపాకులతో అలంకరణ చేయడం జరిగిందని చెప్పారు. రెండో రోజు పూజలో భాగంగా ప్రాతకాల పూజ, కలశారాధన, బింభం ఆరాధన, చక్కారాంజ, మండలరాధన, వేదవిన్నపం తదితర కార్యక్రమాలతో మహావీర భజరంగభలి భజన భక్తి పారవశ్యాన్ని పెంపొందించి, విచ్చేసిన దీక్షాపరులకి బిక్ష, భక్తులకు అన్నదానం చేశారు. ఆదివారం హనుమన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని విశేషంగా అభిషేకాలు ప్రాతకాలమునందే అరంభం అవుతుందని, ప్రధాన ఘట్టమైన పూర్ణాహూతి కార్యక్రమాన్ని అపూర్వంగా కన్నులపండువగా వేదపఠనంతో నిర్వహింఇ కార్యక్రమాన్ని స్వామీ వారి ఆశీస్సులతో ద్విగ్విజయంగా ముగింపు చేస్తామని చెప్పారు. ఈ సదవాకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆహ్వానించారు.




## ముంపు గ్రామాల త్యాగం వల్లనే
# 55 వేల ఎకరాలకు సాగునీరు

**వేములవాడ, ప్రభాతవార్త:** ముంపు గ్రామాల త్యాగం వల్లనే 55 వేల ఎకరాలకు సాగునీరు అందుతోందని వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. శాభాష్‌పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల గ్రామపంచాయతీ భవనానికి ఎమ్మెల్యే రమేష్‌బాబు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్టం ఏర్పడిన తర్వాత గ్రామపంచాయతీల బాధ్యత చాలా పెరిగిందని పల్లె వెలుగు కార్యక్రమం కింద అన్ని కార్యక్రమాలు చేసుకుంటున్నామని అన్నారు. పల్లెల రూపురేఖలు మారిపోయి పరిస్థితి నేడు మనం చూస్తున్నామన్నారు. మహిళా సంఘానికి 5 లక్షల మంజూరు చేస్తున్నామని వాటర్ ప్లాంట్ మరియు ఓపెన్ జిమ్‌కు కూడా నిధులు మంజూరు చేస్తామన్నారు. ముంపు గ్రామాల సమస్యలు దాదాపు పూర్తయ్యాయని ఇంకా మిగిలిన వాటిని పరిష్కరించేందుకు మంత్రి కేటీఆర్ నిధులు విడుదల చేస్తామన్నారని అన్నారు. అంచెలంచెలుగా అన్ని సమస్యలను పరిష్కారం చేస్తామని వచ్చే కాలంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు మరియు దళితబంధు కార్యక్రమాల విషయంలో మండలానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని అన్ని రంగాల్లో మండలాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూర వజ్రమ్మ, జడ్పీటీసీ మ్యాకల రవి, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, వైస్ ఎంపీపీ రామచంద్రరావు, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయంలో హనుమాన్ భక్తుల రద్దీ

**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం హనుమాన్ భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన హనుమాన్ భక్తులు రాజన్న దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. స్వామివారికి కోడెమొక్కు చెల్లించుకుని రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు చెల్లించుకున్నారు. హనుమాన్ భక్తులతో రాజన్న ఆలయం కాషాయమయంగా మారింది.









